# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 264 ఆదివారం 14 ఏప్రిల్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## ఓడిపోతామన్న భయంతోనే
# బీజేపీ కుట్ర



- లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ అరెస్ట్ అక్రమం
- ఓ జాతీయ మీడియా సంస్థకు రేవంత్ రెడ్డి ఇంటర్వ్యూ
- ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీజేపీ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయించిందని వ్యాఖ్యలు
- ఈ కేసులో ఏం జరుగుతోందో దేశమంతా చూస్తోందని వెల్లడి
- ఎన్నికల వేళ ఇద్దరు సీఎంలను అరెస్ట్ చేయడం దేనికి సంకేతమన్న రేవంత్

హైదరాబాద్

ఓ జాతీయ మీడియా సంస్థకు వచ్చిన ఇంటర్వ్యూలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడం అక్రమం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీ కేజ్రీవాల్ అరెస్ట్ కు పూనుకుందని ఆరోపించారు. "ఈ కేసులో ఏం జరుగుతోందో యావత్ భారతదేశం గమనిస్తోంది. గత రెండేళ్లుగా ఈ కేసు నడుస్తోంది. సరిగ్గా ఎన్నికలు వచ్చేసరికి కేజ్రీవాల్ ను అరెస్ట్ చేశారు. మరో రెండు నెలల తర్వాత కేజ్రీవాల్ ను అరెస్ట్ చేస్తే ఏమైనా తేడా కనిపిస్తుందా? దేశంలో ఎన్నికల వేడి మొదలైందో, లేదో... వెంటనే ఇద్దరు సిట్టింగ్ ముఖ్యమంత్రులు హేమంత్ సొరెన్, కేజ్రీవాల్ లను అరెస్ట్ చేశారు. ఈ కేసు (లిక్కర్) చూస్తే ఓ టీవీ సీరియల్ లా సాగదీస్తున్నారు. అక్రమ నిర్బంధం మంచిది కాదు. ఈడీ వద్ద ఆధారాలు ఉంటే ఆ దర్యాప్తు సంస్థ రెండేళ్లుగా ఎందుకు మౌనంగా ఉంది? ఒకవేళ వాళ్ల వద్ద ఆధారాలేవీ లేకపోతే, సరిగ్గా ఎన్నికల సమయంలోనే ఎందుకు అరెస్ట్ చేశారు? ఈ ప్రశ్నలకు మోదీ గారు సమాధానం చెప్పాలి. మోదీ గారు తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే క్రమంలో వ్యవహరిస్తున్న తీరు దేశానికి మంచిది కాదు. అవినీతికి పాల్పడిన వారిని -మిగతా3లో

# బక్రీద్‌కు 'తోఫా'!

- రంజాన్ పర్వదినం సందర్భంగా పంపిణీ చేయాల్సిన తోఫాను బక్రీద్ సమయంలో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచన
- రంజాన్ నేపథ్యంలో ముస్లింలకు ఇచ్చే గిఫ్ట్‌ప్యాక్ (వస్త్రాలు)ల కోసం 4.50 లక్షల కిట్లు ప్రభుత్వం సిద్ధం
- ఈ తోఫా పంపిణీకి అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఎన్నికల సంఘానికి గత నెలలోనే లేఖ
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో అనుమతిని నిరాకరణ



హైదరాబాద్

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు పంపిణీ చేయాల్సిన తోఫాను బక్రీద్ సమయంలో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రంజాన్ నేపథ్యంలో ముస్లింలకు ఇచ్చే గిఫ్ట్‌ప్యాక్ (వస్త్రాలు)ల కోసం 4.50 లక్షల కిట్లు ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ తోఫా పంపిణీకి అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఎన్నికల సంఘానికి గత నెలలోనే లేఖ రాసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనతో కూడిన లేఖ గతనెల 23న తెలంగాణ ఎన్నికల కమిషన్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘానికి -మిగతా3లో

# బీఆర్ఎస్‌కు ఓటేస్తే.. మూసీ నదిలో వేసినట్టే...

- రోడ్డు షోలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి
- మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది
- దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ
- ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలి



హైదరాబాద్:

బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. -మిగతా3లో

## గుట్ట గుట్టలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు

- ఈ పాపంలో మనం కూడా!
- పేరుకు పోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలపై కీలక సర్వే
- ఏటా టన్నుల కొద్దీ వ్యర్థాలు పోగవుతున్నాయి
- ప్రపంచంలో ఈ ఏడాది ఉత్పత్తి అయిన 22 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలలో దాదాపు 7 కోట్ల టన్నులను ప్రపంచ దేశాలు శుద్ధి చేయకుండా వదిలివేశాయి
- భూగోళానికి మరింత ప్రమాదకరంగా తయారైన ప్లాస్టిక్ వ్యర్థాలపై చర్యలు చేపట్టాలి

# బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం

- దర్యాప్తు సంస్థలను పంపించి మోదీ ప్రభుత్వం బెదిరిస్తోంది..
- ఇదేనా రాజకీయం?: చేవెళ్ల సభలో కేసీఆర్
- ప్రలోభాలతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- తెలంగాణకు ఏమీ ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రలోభాల వల్ల అధికారంలోకి వచ్చిందని విమర్శ
- కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపు



చేవెళ్ల

సీఎం పదవి నుంచి తాను పక్కకు జరగగానే ఇంత ఘోరమా అని బీఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. 6 గ్యారెంటీలు ఇవ్వకున్నా లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమకే ఓటేశారని కాంగ్రెస్ అనుకుంటుందని ప్రజలను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కొరడా ఝళిపించాలని కేసీఆర్ పిలుపిచ్చారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం అని గుర్తు చేశారు. చేవెళ్లలో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. -మిగతా3లో



## తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికే..

- సీఎం విజయన్‌పై కాంగ్రెస్ ఆగ్రహం
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్‌ను, రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు
- తమ పాలనా వైఫల్యాలు, నిర్వహణ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు తమ పార్టీపై దాడికి విమర్శలు చేస్తున్నారు



## 10ఏళ్లగా ప్రధాని మోదీ ఏం చేశారు?

- తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నమ్ముతున్నాను
- కేరళలో రెండు ఫ్రంట్‌లు (యూడీఎఫ్-ఎల్‌డీఎఫ్) 20 సీట్లలో విజయం సాధిస్తాయి.
- కాంగ్రెస్ మెరుగైన పనితీరును కనబరుస్తుంది
- హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలలో ఇండియా కూటమికి ఎక్కువ విజయవకాశాలు ఉన్నాయి
- కచ్చతీవుపై చిదంబరం కీలక వ్యాఖ్యలు

# కాయ్ రాజా కాయ్..

- ఆన్ లైన్‌లో జోరుగా బెట్టింగ్..
- బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయి బయటకు రాలేక ఉక్కిరిబిక్కిరి
- దోచుకున్నోడికి దోచుకున్నంత అని అమాయకులకు వల
- వలలోచిక్కుకుని, డబ్బులు పోగొట్టుకుని జేబులు గుల్ల చేసుకుంటున్న సామాన్యులు
- రెచ్చిపోతున్నా బెట్టింగ్ బంగార్రాజులు



హైదరాబాద్

ఇది ఐపీఎల్ సీజన్. రోజుకో మ్యాచ్, వీకెండ్ లలో రోజుకు రెండు మ్యాచ్ లు, వీటితో పాటు అంతర్జాతీయ సిరీస్ లు, చిన్న చిన్న మ్యాచ్ లు, వార్మప్ మ్యాచ్ లు అదనం. ఈ సమయంలోనే బెట్టింగ్ బంగార్రాజులు రెచ్చిపోతున్నారు. దోచుకున్నోడికి దోచుకున్నంత అని అమాయకులకు వల విసురుతున్నారు. వీరి వలలోచిక్కుకుని, డబ్బులు పోగొట్టుకుని సామాన్యులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు. వీరిలో అత్యధికంగా చిరు వ్యాపారులు, విద్యార్థులు ఉండటం ఆందోళన కలిగించే విషయం. తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో వారు చితికిపోతున్నారు. బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయి బయటకు రాలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హైదరాబాద్ లో ఆన్ లైన్ విధానంలో బెట్టింగ్ కు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు -మిగతా3లో

# గుట్ట గుట్టలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు

మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటి కాలుష్య భూతం. ముఖ్యంగా భూమి మీద గుట్టలుగుట్టలుగా పేరుకు పోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలపై కీలక సర్వే మరింత ఆందోళన రేపుతోంది. ఏటా టన్నుల కొద్దీ వ్యర్థాలు పోగవుతున్నాయని తాజా రిపోర్టులో వెల్లడైంది. ప్రపంచంలో ఈ ఏడాది ఉత్పత్తి అయిన 22 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలలో దాదాపు 7 కోట్ల టన్నులను ప్రపంచ దేశాలు శుద్ధి చేయకుండా వదిలివేశాయని 'ఈఏ ఎర్త్ యాక్షన్' సంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి చేటు కలుగుతోంది. ఇది ప్రపంచానికే పెను సవాల్‌గా మారింది. భూగోళానికి మరింత ప్రమాదకరంగా తయారైన ప్లాస్టిక్ వ్యర్థాలపై చర్యలు చేపట్టాలని పర్యావరణవేత్తలు కోరుతూనే ఉన్నారు. తాజా ఎర్త్ యాక్షన్ సర్వేలో కీలక విషయాలు వెలుగు చూశాయి. మొత్తంగా పోగవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలలో సగానికి పైగా అంటే దాదాపు 60 శాతం వ్యర్థాలకు కారణం కేవలం 12 దేశాలేనని తేలింది. ఈ జాబితాలో భారత దేశం పేరు కూడా ఉండటం గమనార్హం. అయితే, మిగతా దేశాలతో పోలిస్తే మన దేశంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలు తక్కువని చెప్పింది. కెనడాలోని ఒట్టావాలో ఐక్యరాజ్యసమితి ఇంటర్‌గవర్నమెంటల్ నెగోషియేటింగ్ కమిటీ (%×చీజ%) నాల్గవ సమావేశానికి ముందు ఈ రిపోర్ట్ వెలుగులోకిచ్చింది.

**అమెరికా, చైనా, భారత్ సహా**



ఈ జాబితాలో అమెరికా, చైనా, భారత్, రష్యా, బ్రెజిల్, మెక్సికో, పాకిస్థాన్, ఇరాన్, ఈజిప్ట్, ఇండినేషియా, టర్కీ, వియత్నాం దేశాలున్నాయి. అయితే ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో శుద్ధి చేయని ప్లాస్టిక్ వ్యర్థాలు 8 కిలోలు మాత్రమే. ఇది అమెరికా వ్యర్థాల్లో మూడోవంతు, చైనా వ్యర్థాల్లో ఐదో వంతు కన్నా తక్కువే. ప్లాస్టిక్ మిస్ మేనేజ్‌మెంట్‌లో చైనా టాప్‌లో ఉందని పేర్కొంది. తర్వాతి స్థానంలో అమెరికా ఉంది.

# ఈ తరం తీరే వేరు!
# నేటి తరంలో ఆనందం తక్కువ

జీవితానికి అర్థం, పరమార్థం జీవించడమే, ఆనందంగా జీవించడమే. మనం ఉద్యోగం సాధించినా, ఇల్లు కట్టించినా, కారు కొన్నా, విదేశీ ప్రయాణం చేసినా, మరే పని చేసినా సరే.. లక్ష్యం ఆనందం. ఆనందాన్ని వెంబడించడమనేది శాశ్వతమైన మానవ ప్రయత్నం. అయితే కాలంతో పాటు దాన్ని సాధించే మార్గాలు మారుతూ ఉంటాయి. సాధారణంగా ప్రతి 15 సంవత్సరాలను ఒక జనరేషన్‌గా పరిగణిస్తారు. జనరేషన్ జనరేషన్‌కూ ప్రాధాన్యాలు మారుతూ ఉంటాయి. 1965–80 మధ్య పుట్టిన జనరేషన్–ఎక్స్ వారికి ఆర్థిక భద్రత సాధించడం, పిల్లలు సాధించేలా చూడటం, వర్క్–లైఫ్ బ్యాలెన్స్ సాధించడమే లక్ష్యంగా ఉండేది. అందులోనే వారు ఆనందాన్ని పొందేవారు. 1981–1996 మధ్య పుట్టిన జనరేషన్–వై వారికి వ్యక్తిగత ఎదుగుదల, మంచి కుటుంబ జీవితం ఆనందాన్నిచ్చేవి. వారితో పోల్చినప్పుడు 1997–2012 మధ్య పుట్టిన జనరేషన్–జీ వారిలో ఆనందం తగ్గిందని, కేవలం మూడింట రెండు వంతుల మంది మాత్రమే సంతోషంగా ఉన్నారని గాలప్ సర్వే కనుగొంది. యుక్త వయసులోకి ప్రవేశించినప్పుడు ఆ సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. కారణం తెలుసా? ఈ తరం వారికి ఆర్థిక భద్రత, వ్యక్తిగత ఎదుగుదల కంటే కూడా పని చేయడంలో ప్రయోజనం ముఖ్యం. ఆ క్లారిటీ ఉన్నప్పుడు, ఉన్నవారు మాత్రమే సంతోషంగా జీవిస్తున్నారు.

**నా పనికి ప్రయోజనం ఉందా?**

ఈ తరం వారికి కార్పొరేట్ నిచ్చెనలు ఎక్కడంపైనే, మెటీరియలిస్టిక్ విజయాలు సాధించడంపైనే దృష్టి ఉంటుందని చాలామంది విమర్శిస్తుంటారు. కానీ అదంతా అబద్ధమని సర్వేలో తేలింది. పాత తరాలకు భిన్నంగా జనరేషన్–జీ వారు తమ పనికి, జీవితానికి ఒక ప్రయోజనం ఉండాలని కోరుకుంటున్నారు. అయితే ఈ తరం వారికి అందుబాటులో ఉన్న ఉద్యోగాలలో ఈ అంతర్గత ప్రేరణ లేదు. ఆఫీసుల్లో ఏ అంశంపైనైనా బహిరంగంగా మాట్లాడే స్వభావం, దాన్ని భరించలేని పాతకాలపు వర్క్ ప్లేస్ లు



వారిలో అసంతృప్తిని పెంచుతున్నాయి. అంటే ఈ తరం వారికి భారీగా జీతాలు అందుకోవడం లేదా ప్రమోషన్లు పొందడం కంటే కూడా తాము చేస్తున్న పనివల్ల ఎవరికైనా, ఏదైనా ప్రయోజనం ఉందా? వారి జీవితాలను ప్రభావితం చేయగలుగుతున్నామా? అనేది చాలా ముఖ్యం. అలాంటి ప్రయోజనం ఉన్నప్పుడే పనిలో ఆనందాన్ని పొందుతున్నారు.

**ఈ మూడూ ఉంటేనే సంతోషం**

జనరేషన్–జీ ఆనందంలో ప్రయోజనంతోపాటు మరో మూడు అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని గాలప్ అధ్యయనం గుర్తించింది. అవి.. రీఛార్జ్, రిలాక్సేషన్: హైపర్ కనెక్టివిటీ వల్ల ప్రపంచం నిరంతరం మేల్కొనే ఉంటుంది. అందువల్ల చాలామందికి నిద్ర కరువవుతోంది. తగినంత విశ్రాంతి, నిద్ర పొందడం ఆనందానికి మార్గమవుతోంది. బలమైన సామాజిక సంబంధాలు: సోషల్ మీడియా యుగంలో ఒక్కొక్కరికీ వేలల్లో, లక్షల్లో ఆన్లైన్ ఫ్రెండ్స్ ఉంటున్నారు. అయితే కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రుల ప్రేమ, మద్దతు పొందడం చాలా ముఖ్యం. వారితో సన్నిహిత సంబంధాలే సంతోషానికి మార్గాలవుతాయి. పోలికనుండి తప్పించుకోవడం: సోషల్ మీడియాలో లేదా మరెక్కడైనా నిరంతరం ఇతరులతో పోల్చుకోవడం వల్ల ఆందోళన పెరుగుతుంది. జనరేషన్–జీలో ఈ కంపేరిజన్ ట్రాప్ చాలా ఎక్కువగా ఉంది. దాని గురించి అవగాహన పెంచుకోవడం, ప్రతీ వ్యక్తి ప్రత్యేకమని గుర్తించి ముందుకు సాగడం ఆనందం జీవనం కోసం అద్భుతమైన వ్యూహం.

విద్యాసంస్థలు, కార్యాలయాలు ఈ అంశాలను గుర్తించి జనరేషన్–జీ దీర్ఘకాలిక ఆనందాన్ని సాధించడంలో మద్దతునివ్వాల్సిన అవసరం ఉంది.

# 2047 నాటికి అభివృద్ధి భారతం

**న్యూఢిల్లీ:** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా బీజేపీ మేనిఫెస్టో రూపొందించింది. రేపు(ఏప్రిల్ 14)న బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేయనుంది. భారత్ సంకల్ప పత్రం పేరుతో పేరుతో మేనిఫెస్టోను విడుదల చేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అంటూ ప్రజల్లోకి కమల నాథులు వెళ్తున్నారు.

"మోదీస్ గ్యారెంటీ: డవలప్డ్ ఇండియా 2047" అనే థీమ్‌తో లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను బీజేపీ సిద్ధం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా బీజేపీ మేనిఫెస్టో ఏప్రిల్ 14వ తేదీ ఆదివారం విడుదల కానుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు.

బీజేపీ మేనిఫెస్టో ప్రధానంగా అభివృద్ధిపై దృష్టి సారించనుంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేనిఫెస్టో భరోసా ఇవ్వనుంది. సాధించగలిగిన హామీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. "సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్" అనే మంత్రంతో సంకల్ప్ పాత్ర (బీజేపీ మేనిఫెస్టో) ఉంటుంది. 400 సీట్లకు పైమాటే.. అనే పిలుపుతో బీజేపీ ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. 'మోదీ గ్యారెంటీ: 2047 నాటికి వికసిత్ భారత్' థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రజల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించింది. సంకల్పపత్రం కోసం బీజేపీ ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది. దాదాపు 15 లక్షల సూచనలు రాగా, ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలు నమో యాప్




ద్వారా పార్టీతో పంచుకున్నారు. వీటన్నింటిని పరిశీలించిన కమిటీ.. మేనిఫెస్టోను రూపొందించింది.

**మేనిఫెస్టో కమిటీ..**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలోని మేనిఫెస్టో కమిటీ ఇప్పటికీ రెండు సార్లు సమావేశమైంది. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చాయి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కో–ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో–కోఆర్డినేటర్‌గా ఉన్నారు. 543 మంది సభ్యులున్న 18వ లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19తో మొదలు ఏడు విడతలుగా జరుగనున్నాయి. వీడితో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. అదనంగా 16 రాష్ట్రాల్లో 35 సీట్లకు ఉప ఎన్నికలు కూడా జరుగనున్నాయి.

## ఉగ్రవాదులకు వాళ్ల భాషలోనే సమాధానం ఇవ్వాలి



**న్యూఢిల్లీ:** సరిహద్దు ఉగ్రవాదాన్ని మట్టుపెట్టేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ఉగ్రవాదులకు ఎలాంటి నిబంధనలు ఉండవని, వారికి వారి భాషలోనే సమధానం ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ముంబైలోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడుతూ, గత పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందన్నారు. దాయాది దేశమైన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రస్తావిస్తూ, సరిహద్దులకు ఆవల ఉన్నామని, తమను ఎవరూ ఏమీ చేయలేదని ముష్కరులు అనుకుంటే అందుకు దీటుగా మనం జవాబు చెప్పాల్సి ఉంటుందన్నారు. ఉగ్రవాదులు ఎవరూ కూడా రూల్స్ పెట్టుకుని దాడులు చేయరని, అలాంటప్పుడు ప్రతిచర్యల కూడా ఎలాంటి నియమాలకు లోబడి ఉండాల్సిన పనే లేదని తెగేసి చెప్పారు. "నరేంద్ర మోదీ 2014లో ప్రధానమంత్రిగా వచ్చారు. కానీ సమస్య 2014లో మొదలు కాలేదు. 1947లోనే మొదలైంది. అప్పుడే కశ్మీర్‌లోకి అడుగుపెట్టిన పాక్ ఉగ్రవాదులు కశ్మీరీలపై దాడులు చేశారు. 26/11 ముంబై ఉగ్రదాలను ప్రస్తావిస్తూ, యూపీఏ ప్రభుత్వం అప్పట్లో పలు రౌండ్ల చర్చలు జరిపిందని, అయితే పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే, మిన్నకుండటం వల్లే ఎక్కువ మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. ముంబై దాడుల వంటి ఘటనలు జరిగినప్పుడు, దానిపై స్పందించనప్పుడు, ఆ తర్వాత జరిగే దాడులను ఎలాం నిరోధించగలమని ఆయన ప్రశ్నించారు. టెర్రరిస్టుల దాడులకు ఎలాంటి రూల్స్ ఉండవని, వారి చర్యలకు ప్రతీకార చర్యలు కూడా అదే తరహాలో ఉండాలని జైశంకర్ పునరుద్ఘాటించారు.

## తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికే..





**తిరువనంతపురం :** ప్రభుత్వ వైఫల్యాను కప్పిపుచ్చుకునేందుకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్‌ను, రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీపీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలేమీ లేవని, తమ పాలనా వైఫల్యాలు, నిర్వహణ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు తమ పార్టీపై దాడికి విమర్శలు చేస్తున్నారని పరవూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశన్ ఆరోపించారు. గత 30 రోజులకు పైగా విజయన్ బీజేపీని, ప్రధాని నరేంద్ర మోదీని మినహాయించి కాంగ్రెస్, రాహుల్ గాంధీలను విమర్శించడం అందుకు నిదర్శనమని అన్నారు. కేరళ ప్రభుత్వం దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే కేరళలో హై–స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించాలనే లక్ష్యంతో కేరళ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ రూ. 1,500 కోట్లతో ప్రాజెక్ట్ చేపట్టింది. ప్రాజెక్టును ప్రారంభించి ఏడేళ్లు గడిచినా నేటికీ పూర్తి చేయకపోవడం దుర్వినియోగం, అవినీతికి నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా కేఫోన్ ప్రాజెక్ట్‌పై సీబీఐ విచారణ జరిపించాలని సతీశన్ డిమాండ్ చేశారు. డిప్లమాటిక్ బ్యాగ్‌ల కేసు, కరువనూరు సహకార బ్యాంకు కుంభకోణంతో సహా పలు ఆర్థిక కుంభకోణాల్లో అధికార పార్టీ నేతల ప్రమేయం ఉన్నందునే సీఎం విజయన్, అధికార పార్టీ సీపీఐ(ఎం) బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడేందుకు భయపడుతున్నారని కాంగ్రెస్ నేత ఆరోపించారు. ఈ కేసుల్లో చర్యలు తీసుకుంటుందనే భయం సీఎం పినరయి విజయన్‌లో స్పష్టంగా కనిపిస్తోందని దుయ్యబట్టారు. త్రిసూర్, తిరువనంతపురం వంటి కీలక లోక్‌సభ నియోజకవర్గాల్లో వామపక్షాల ఓట్లను తమకు అనుకూలంగా మల్చుకునేందుకు బీజేపీ దీన్ని సద్వినియోగం చేసుకుంటుందని వ్యాఖ్యానించారు.

## 10ఏళ్లగా ప్రధాని మోదీ ఏం చేశారు?



కోల్‌కతా : 2019 కంటే ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయని, తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని సాధిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం జోస్యం చెప్పారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నమ్ముతున్నాను. కేరళలో రెండు ఫ్రంట్‌లు (యూడీఎఫ్– ఎల్‌డీఎఫ్) 20 సీట్లలో విజయం సాధిస్తాయి. బీజేపీ గెలవడం కష్టం. 2019 కంటే కాంగ్రెస్‌కు చాలా ఎక్కువ సీట్లు వస్తాయని చిదంబరం అన్నారు. కాగా, గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లను గెలుచుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మెరుగైన పనితీరును కనబరుస్తుందని పేర్కొంటూ, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలలో ఇండియా కూటమికి ఎక్కువ విజయవకాశాలు ఉన్నాయంటూ నివేదికలు సైతం వస్తున్నాయని తెలిపారు. ఇదే సమయంలో కచ్చతీవు సమస్య ముగిసిందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో బీజేపీ ఈ అంశాన్ని లేవనెత్తడం ఏమిటని ప్రశ్నించారు. కచ్చతీవు సమస్య ముగిసింది. 50ఏళ్ల క్రితం ఒప్పందం కుదిరింది. 2014 నుంచి ప్రధాని మోదీ అధికారంలో ఉన్నారు. గత 10 ఏళ్లుగా ఆ అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదు? అని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం నొక్కాణించారు.

# బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం

-మొదటి పేజి తరువాయి

శనివారం(ఏప్రిల్ 13) చేవెళ్లలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. 'బీఆర్ఎస్ పుణ్యాన గెలిచిన వ్యక్తి రంజిత్‌రెడ్డి. ఏం తక్కువ చేశాం రంజిత్‌రెడ్డికి. ఆయనేమన్నా పొద్దు తిరుగుడు పువ్వా. అధికారం ఎటు ఉంటే అటు మారుతాడా. రంజిత్ రెడ్డి అధికారం కోసమా.. పైరవీల కోసమా ఎందుకు పోయాడు. ఆయనను ధీటైన దెబ్బ కొట్టాలి' అని చేవెళ్ల ప్రజలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పై ఓట్ల డబ్బాలతో యుద్ధం చేసి డిపాజిట్లు రాకుండా చేయాలన్నారు. 420 వాగ్ధానాలు చేసి అన్నీ మరిచిపోయారని మండిపడ్డారు. ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తామని చెప్పి రాష్ట్రంలో లూఠీలు చేస్తున్నారని దుయ్యబట్టారు.



దర్యాప్తు సంస్థలను పంపించి కేంద్ర ప్రభుత్వం బెదిరిస్తోంది... ఇదేనా రాజకీయమంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. అయితే మోదీ లేదంటే ఈడీ అన్నట్లుగా బీజేపీ తీరు ఉందన్నారు. శనివారం చేవెళ్ల బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల లోక్ సభ సీటు నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీ చేసిన వారు గతంలో మన పార్టీలోనే గెలిచారన్నారు. వారెవరో తెలియని సమయంలో మనం గెలిపించామన్నారు. వారు పార్టీ ఎందుకు మారారో చెప్పాలని నిలదీశారు. అధికారం, పదవి... దేని కోసం బీఆర్ఎస్‌ను వదిలి పెట్టారో చెప్పాలన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. బీజేపీ పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని విమర్శించారు. బీజేపీ పదేళ్ల కాలంలో తెలంగాణకు ఒక్క నవోదయ పాఠశాల రాలేదని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాలేదని మండిపడ్డారు. ఒక్క కాలేజీ ఇవ్వని బీజేపీకి మనం ఎందుకు ఓటు వేయాలి? అని నిలదీశారు. పెట్రోల్, డీజిల్ సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. తెలంగాణలో మోటార్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోదీ తన మెడపై కత్తి పెట్టినా మనం తగ్గలేదన్నారు. ఇప్పుడు మీటర్లు రావొద్దంటే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను హామీలపై నిలదీయాలని సూచించారు. అన్ని లోక్ సభ స్థానాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. నాలుగు నెలలు అయినా రైతుబీమా, రైతుబంధు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు లూటీలు మొదలు పెట్టిందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ అన్ని పంటలను కొనుగోలు చేస్తామని చెప్పిందని... కానీ కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. పంటకు బోనస్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రలోభాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అంబేద్కర్ ముందుచూపు కారణంగానే తెలంగాణ సాకారమైందని కేసీఆర్ అన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. అందుకే రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని గుర్తు చేశారు.

**బీజేపీపై ఫైర్..**

బీజేపీపై కేసీఆర్ ఫైర్ అయ్యారు. 'అయితే మోడీ.. లేదా ఈడీతో బీజేపీ రాజకీయాలు చేస్తోంది. గుడ్డిగా ఓట్లు వేస్తే ఇబ్బందులు వస్తాయి. గత పదేళ్ళలో కేంద్రం 157 మెడికల్ కాలేజీలు ఇచ్చింది. తెలంగాణకు ఒక్కటి ఇయ్యలేదు. 150 ఉత్తరాలు రాసినా ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. ఒక్క నవోదయ స్కూల్ ఇవ్వలేదు. కరెంట్ మోటార్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ ప్రభుత్వం ఒత్తిడి చేసినా నేను పెట్టలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే వ్యవసాయ మోటర్లకు మీటర్లు వస్తాయి. ధాన్యం కొనుగోలు చేయాలని ఢిల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని ఓ బీజేపీ కేంద్ర మంత్రి చెప్పారు. బీజేపీకి ఓటు వేసి నూకలు తిందామా ? కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఇయ్యలేదు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వలేదు. మతం ఉచ్చులో పడి మోసపోవద్దు' అని కేసీఆర్ కోరారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల ఐక్యత చాటాలి

'కాంగ్రెస్ పార్టీకి సురుకు పెడితేనే పనులవుతాయి. ధాన్యం కల్లాల వద్ద, ఓట్ల డబ్బాలతో రెండు రకాలుగా యుద్ధం చేయాలి. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల ఐక్యత చాటాలి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై వెంట పడి వేటాడుతాం. చేవెళ్ల సభకు వచ్చిన జనాన్ని చూస్తే కాసాని గెలుపు ఖాయమైపోయింది' అని కేసీఆర్ అన్నారు.

# హైదరాబాద్ సీటుపై కాంగ్రెస్ నిర్ణయం అదేనా.. ?

తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు నాలుగో విడతలో పోలింగ్ జరగనుంది. ఈనెల 18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈ క్రమంలో తెలంగాణలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న నియోజకవర్గం హైదరాబాద్. ఇప్పటికే బీజేపీ బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించగా.. ఎంఐఎం నుంచి సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. 2004 నుంచి ప్రతి ఎన్నికల్లో వరుసగా నాలుగు సార్లు గెలుస్తూ వస్తున్న ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ ఐదోసారి ఇక్కడి నుంచి గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. ఓల్డ్ సిటీలో నియోజకవర్గాలన్నీ హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి. దీంతో ముస్లిం సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉండటంతో.. ఓవైసీకి ఇక్కడ సునాయసంగా గెలుస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎంఐఎంకు పరోక్షంగా మద్దతు తెలుపుతారు. దీంతో తెలంగాణలో 16 నియోజకవర్గాల్లోనే ఇతర పార్టీలు పోటీ పడతాయి. అభ్యర్థిని పెట్టలేదన్నట్లు.. మైనార్టీయేతర వ్యక్తిని ఇక్కడి నుంచి బరిలోకి దించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో 1989 నుంచి ఎంఐఎం విజయం సాధిస్తూ వస్తోంది. ఈసారి బీజేపీ కట్టర్ హిందూగా పేరొందిన మాధవీలతను పోటీగా దింపడంతో ఓ మతానికి చెందిన ఓట్లను పూర్తిస్థాయిలో పొందే వీలుంటుందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి ఎవరినైనా ముస్లిం అభ్యర్థిని పోటీకి దింపితే ఓట్లు చీలి తన గెలుపు కష్టం అవుతుందనే ఆలోచనలో ఓవైసీ ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి బలహీనమైన అభ్యర్థులను బరిలో దింపాలని ఓవైసీ కోరినట్లు తెలుస్తోంది.



**అసెంబీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా**

వాస్తవానికి ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్, ఎంఐఎం ఎన్నికల్లో ప్రత్యర్థులుగా కొట్లాడాయి. బీఆర్ఎస్‌కు ఓవైసీ పరోక్ష మద్దతు తెలిపారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడం, మెజార్టీ కంటే నాలుగు సీట్లు మాత్రమే ఎక్కువుగా ఉండటంతో.. ఎంఐఎం మద్దతు ఉంటే ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందనే ఆలోచనలో కాంగ్రెస్ ఎంఐఎంకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిందన్న చర్చ జరుగుతోంది. మరోవైపు కొనేళ్లుగా అధికారంలో ఉన్న పార్టీకి దగ్గరగా ఉంటూ వస్తున్న ఓవైసీ.. కాంగ్రెస్‌కు ఈ మధ్య కాలంలో దగ్గరైనట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో మొదట బలమైన అభ్యర్థిని నిలబెడదామని భావించిన కాంగ్రెస్.. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇక్కడ ఎంఐఎంకు పరోక్ష మద్దతు తెలిపాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో బలహీనమైన అభ్యర్థిని ఇక్కడి నుంచి బరిలో దింపుతారనే ప్రచారం జరుగుతోంది.

**బీజేపీ నుంచి..**

ఈలోక్‌సభ ఎన్నికల్లో ఒవైసీ కోటను బద్దలు కొట్టేందుకు బీజేపీ తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. మొదటి లిస్ట్‌లోనే హైదరాబాద్ అభ్యర్థిని ప్రకటించడంతో పాటు.. ప్రచారాన్ని ముందుగానే ప్రారంభించింది. దీంతో ఓవర్గం ఓట్లను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిని ఆర్ఎస్ఎస్ ఏజెంట్‌గా పిలిచే అసదుద్దీన్ ఒవైసీ స్వరంలో ప్రస్తుతం కొంత మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. హైదరాబాద్ లోక్‌సభ సీటు విషయంలో కాంగ్రెస్, ఒవైసీ మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయిందనే ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించి ఇటీవల కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఒవైసీల మధ్య సత్సంబంధాలు ఉన్నాయని తెలిపే వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇఫ్తార్ విందు సందర్భంగా ఓవైసీపై రేవంత్ ప్రసంశలు కురిపించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు పూర్తై 5 నెలలు పూర్తి కాకుండానే.. కాంగ్రెస్, ఎంఐఎం మధ్య స్నేహం బలపడటానికి హైదరాబాద్ సీటు కారణమనే చర్చ నడుస్తోంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఐదవసారి తన విజయం ఖాయమని ఓవైసీ భావించారు, కానీ బిజెపి మాధవి లతను రంగంలోకి దించడంతో ఓవైసీ గెలుపు కోసం కష్టపడాల్సిన పరిస్థితి వచ్చింది. బీజేపీ అభ్యర్థి ప్రకటన తర్వాత కాంగ్రెస్, ఒవైసీల వ్యూహం మారినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రముఖ డెయిరీ వ్యాపారి అలీ మస్కాడి, ఫిరోజ్ ఖాన్ పేర్లు తొలుత వినిపించాయి. ఆ తర్వాత టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా పేరు వినిపించింది. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ బలహీనమైన అభ్యర్థిని బరిలోకి దించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ వ్యూహం..**

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలమైన ముస్లిం అభ్యర్థిని నిలబెడితే ముస్లిం ఓట్లు కాంగ్రెస్ , ఎంఐఎం మధ్య చీలిపోయి బీజేపీకి లాభం జరిగే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో.. బీజేపీని నిలువరించేందుకు కాంగ్రెస్ ఓవైసీకి పరోక్ష మద్దతు తెలిపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ముస్లిమేతర వ్యక్తిని బరిలోకి దించినా ఓవైసీతో ఒప్పందం చేసుకున్నారనే ప్రచారం జరుగుతుంది. బీజేపీ ఈ ప్రచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు కొంత నష్టం చేకూరే అవకాశం ఉంటుందనే ప్రచారం ఉంది. అందుకే ముస్లిం వర్గానికి చెందిన ఓ బలహీనమైన అభ్యర్థిని పోటీలో పెట్టాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# 14 సీట్లే లక్ష్యంగా రేవంత్ వ్యూహాలు

హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికలే లక్ష్యంగా దూకుడు పెంచారు సీఎం రేవంత్ రెడ్డి. 14 ఎంపీ సీట్లు గెలవాలని టార్గెట్ గా పెట్టుకున్న ఆయన.. అధిష్టానం ఆశీస్సులు కావాలని కోరుతున్నారట. ఇంతకీ సీఎం రేవంత్ ఏ అంశాలను అధిష్టానం ముందు పెట్టారు. పార్టీ అధిష్టానం నుంచి సీఎం రేవంత్ ఎలాంటి సహకారం కోరుతున్నారు? పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మెజార్టీ సీట్లు గెలుచుకోవాలని పట్టుదలతో ఉన్నారు. అభ్యర్థుల ఎంపిక.. ప్రచారం వ్యూహం అంత బానే ఉన్నా.. సర్వే రిపోర్టులు మాత్రం కాస్త తేడా కొడుతున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపికలో క్యాస్ట్ ఈక్వేషన్‌పై పార్టీ నేతల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి అలర్ట్ అయ్యారు. పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు.14 ఎంపీ సీట్లు సాధించాలంటే.. ఇంకా ప్రకటించబోయే మూడు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై జాగ్రత్తగా వ్యవహరించాలంటున్నారు రేవంత్. హస్తిన పర్యటనలో అధిష్టానం దగ్గర కొన్ని అంశాలు ప్రస్తావించిన ఆయన.. సోషల్ ఇంజనీరింగ్ అంశాలు పార్టీని ఇబ్బంది పెడుతున్నాయని వివరించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ప్రకటించిన 14 సీట్లలో బీసీలకు కేవలం మూడు సీట్లు మాత్రమే కేటాయించడం, ఎస్సీ రిజర్వుడు సీట్లలో తెలంగాణలో అత్యధిక పాపులేషన్ ఉన్న మాదిగలకు సీట్లు దక్కకపోవడంపై ఆయా వర్గాలు అసంతృప్తిగా ఉన్నాయి.

మూడు ఎస్సీ రిజర్వ్ సీట్లలో రెండు మాల సామాజిక వర్గానికి, మరొకటి మాదిగ ఉపకులానికి దక్కడంతో.. సొంత పార్టీ నేతలు మోత్కుపల్లి నర్సింహులు పిడమర్తి రవి వంటి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ అయితే మాదిగలకు కాంగ్రెస్ వ్యతిరేకం అంటూ తూర్పారబట్టారు. ఇక తక్కువ సీట్లు ఇచ్చారంటూ బీసీ నేతలు గుర్రుగా ఉన్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ తనకు ఖమ్మం నుంచి అవకాశం కల్పించాలని గట్టి పట్టు పడుతున్నారు.పార్లమెంటు సీట్ల కేటాయింపులో సోషల్ ఇంజనీరింగ్ అంశం చర్చనీయాంశంగా మారుతుండడంతో.. పెండింగ్ లో ఉన్న మూడు సీట్ల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు రేవంత్. హైదరాబాద్ మినహా పెండింగ్ లో ఉన్న కరీంనగర్, ఖమ్మం సీట్లలో బీసీ అవకాశాన్ని పరిశీలించాలని కోరారట. ఇప్పటికే పార్టీ కూడా బీసీ కులగణన చేసి ఆ వర్గాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో.. రాజకీయంగా తగిన సీట్లు కేటాయించాలని సూచించినట్లు తెలుస్తోంది. పరిస్థితి చేయి దాటితే.. టార్గెట్ రీచ్ కాలేమంటూ అధిష్టానానికి వివరించారట రేవంత్.

## బక్రీద్‌కు 'తోఫా'!

-మొదటి పేజి తరువాయి



వెళ్లింది. కానీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో అనుమతిని నిరాకరిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్ గత నెల 30నే తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారికి లిఖిత పూర్వకంగా స్పష్టం చేశారు. దీంతో రంజాన్ తోఫా పంపిణీతోపాటు జిల్లా కేంద్రాల్లో ఇఫ్తార్ పార్టీల నిర్వహణను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ నేపథ్యంలో ఆ తోఫాను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత బక్రీద్ సందర్భంగా ఇచ్చే యోచనలో సీఎం రేవంత్ ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలంటున్నాయి.

## కాయ్ రాజా కాయ్..




-మొదటి పేజి తరువాయి

అరెస్టు చేశారు. బీఎస్ఎఫ్ఎల్ 666 బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడుతున్నట్లు గుర్తించారు. గచ్చిబౌలిలోని సిల్వర్ కీ ఓయో హోటల్ వేదికగా బెట్టింగ్ కు తెరలేపారు. పలువురిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి రూ. 1.84 లక్షలు నగదు, ఐదు స్మార్ట్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాల కోసం సమగ్ర విచారణ చేస్తున్నారు. బెట్టింగ్ భూతం అనేక దారుణాలకు ఉసిగొల్పుతుంది. అందుకే బెట్టింగ్ కు దూరంగా ఉండాలి. కాలక్షేపానికి మ్యాచ్ లు చూడటం మంచిదే. కానీ బెట్టింగ్ మోజులో పడి ఆట చూస్తూ ఆర్థికంగా కుదేలవడం మంచి పద్ధతి కాదని నిపుణులు చెబుతున్నారు. పిల్లలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, వారు ఏం చేస్తున్నారో ఓ కంట కనిపెట్టాలని సూచిస్తున్నారు. బెట్టింగ్ చేస్తున్నట్లు అనిపిస్తే సున్నితంగా మందలించాలి. పరిస్థితి చేయి జారిపోతున్నట్లు అనిపిస్తే మానసిక వైద్యులను సంప్రదించాలి. వారితో కౌన్సెలింగ్ ఇప్పించాలి.

## ఓడిపోతామన్న భయంతోనే బీజేపీ కుట్ర



-మొదటి పేజి తరువాయి

కచ్చితంగా శిక్షించాల్సిందే. కానీ ఇప్పుడు దేశంలో ఏం జరుగుతోందో 140 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు... ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రులను అరెస్ట్ చేయడం వంటి పరిణామాలు దేశానికి వన్నె తెస్తాయా? అసలు, ఈ కేసులో కేజ్రీవాల్ పై ఉన్న ఆరోపణలు ఏంటి? అతడి పార్టీ గోవా, పంజాబ్ ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు ఓ మద్యం వ్యాపారి నుంచి రూ.100 కోట్లు తీసుకున్నది అనే కదా! కానీ అదే మద్యం వ్యాపారి ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు ఇచ్చాడు! బీజేపీ వైట్ మనీ తీసుకుంది, వాళ్లు బ్లాక్ మనీ తీసుకున్నారు... అందులో ఏముంది తేడా? ఎలక్టోరల్ బాండ్ల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో, ఏ పార్టీకి ఎవరు ఎంత ఇస్తున్నారనేది ప్రజలకు అన్నీ తెలుస్తున్నాయి. దేశవ్యాప్తంగా రూ.22,500 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు రూపేణా కొనుగోలు చేస్తే... అందులో గత నాలుగేళ్లలో బీజేపీకి వెళ్లింది రూ.6,780 కోట్లు. ఇటీవల రామమందిరం పూర్తవగానే, బీజేపీ గతంలో లేని విధంగా మరో విధంగా మాట్లాడడం మొదలుపెట్టింది. అవినీతికి పాల్పడే వారిని వదిలిపెట్టబోమని, కచ్చితంగా జైలుకు పంపుతామని మోదీ బాహాటంగా మాట్లాడుతున్నారు" అంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## బీఆర్ఎస్‌కు ఓటేస్తే.. మూసీ నదిలో వేసినట్టే...



-మొదటి పేజి తరువాయి

నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## ఎన్నికల వేళ సరిహద్దు డ్రామాలు

దేశ సార్వభౌమాధికారానికి, సమగ్రతకు హానిచేసే పనులను ఏ దేశం కూడా సహించదు. మరి అలాంటి ప్రవర్తనను ఈ మధ్య కాలంలో చైనా మన పట్ల అనుసరిస్తోంది. గడిచిన దశాబ్ద కాలంగా భారత్, చైనా దేశాల మధ్యలో సత్సంబంధాలు లేవు.ఇరు దేశాలు ఒకదాని పట్ల ఒకటి అంటీముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నాయి. దీనికి కారణం అనేక రాజకీయ, భౌగోళిక, ఆధిపత్య కారణాలు ఉండటమే. ఆసియా ఖండంలోనే భారత్, చైనాలు రెండు అతిపెద్ద దేశాలు. ప్రస్తుతం భారత్, చైనా రెండు దేశాల మధ్య నెలకొన్న సరిహద్దు వివాదం రోజురోజుకు ముదురుతోంది. గతంలో ఇదే విషయమై ఇరు సైన్యాలు డొక్లామ్ వద్ద బాహాబాహీకి తర్వాత గాల్వాన్ వద్ద కాల్పులకు సైతం దిగిన సంగతి మనకు తెలిసిందే. ఇలా వాస్తవ నియంత్రణ రేఖ(ఎల్ఏసీ)వద్ద ఒకవైపు ఉద్రిక్త వాతావరణం ఉంటే మరోవైపు చైనా ఎప్పటికప్పుడు కొత్త వివాదాలకు తెరలేపుతూ కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. భారత దేశ అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ముప్పై ప్రాంతాలకు చైనా చైనీస్, టిబెటన్, పిన్ యున్ భాషలలో నూతన పేర్లను పెడుతూ పౌర వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. చైనా మొత్తం అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ లేదా జాంగ్నాన్ అని పిలుస్తుంది. ఈ పేరుతోనే అక్కడి భూభాగాలలోని ప్రాంతాల పేర్లు మారుస్తున్నట్లు వివిధ కథనాలలో పేర్కొంది. అందులో 11 నివాస స్థానాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత ప్రాంతంతో పాటు కొంత భూభాగానికి నూతన పేర్లు పెడుతున్నట్లు వెల్లడించింది. ఇలా అరుణాచల్ ప్రదేశ్‌లోని భూభాగాలకు చైనా పేర్లు మార్చడం గత ఏడేళ్లలో ఇది నాలుగోసారి. మొదటిసారిగా 2017 లో 6 స్థలాలకు, 2021లో 15 స్థలాలకు పేర్లను మార్చింది. గతేడాది 11 ప్రాంతాల పేర్లు మార్చింది. ఈ సరిహద్దు వివాదం ఇప్పటికే ఇరు దేశాల మధ్య యుద్ధానికి దారితీసింది.ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్ లోని 90 వేల చదరపు కిలోమీటర్ల భూభాగం తమదేనని చైనా వాదిస్తోంది. ఆక్సాయ్ చిన్ ప్రాంతంలోని 38 వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించిందని ఇండియా చెబుతుంది. భవిష్యత్తులో ఈ కొత్త పేర్లను చూపించి అంతర్జాతీయంగా చట్టబద్ధం చేసుకోవాలని చైనా భావిస్తుంది. ఈ పేర్లు మార్చడం ద్వారా తన వాదనలకు మరింత బలం చేకూరుతుందని చైనా ఆలోచిస్తుంది. ఇలా ఉండగా, తమిళనాడులోని రామేశ్వరం, శ్రీలంకల మధ్యలో 281 ఎకరాల విస్తీర్ణం గల చిన్న ద్వీపం కచ్చాతీవు. ఇది తమిళనాడుకు 25 కి.మీల దూరంలో ఉంది. 17వ శతాబ్దం వరకు మధురై జమీందార్ ఆధ్వర్యంలో, తరువాత బ్రిటిష్ వారి కాలంలో మద్రాసు ప్రెసిడెన్సీలో అంతర్భాగంగా ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ప్రభుత్వ పత్రాలలో భారతదేశ ప్రాంతంగానే పేర్కొనబడింది. అయితే శ్రీలంక కూడా ఈ ద్వీపం పై తమకు హక్కులు ఉన్నాయని వివిధ సందర్భాలలో చాటుకుంటూ వస్తుంది. ఈ ద్వీపాన్ని రెండు దేశాల మత్స్యకారులు ఉపయోగించుకుంటున్నారు. ఇది కొన్నిసార్లు సరిహద్దు ఉల్లంఘనలకు, దేశాల మధ్య ఉద్రిక్తతలకు కూడా కారణం అవుతోంది. కాలక్రమంలో కచ్చతీవుకు సంబంధించి ఇరు దేశాల మధ్య రెండు ముఖ్యమైన సమావేశాలు 1974లో జరిగాయి. ఈ రెండు సమావేశాల అనంతరం కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు ఇస్తున్నట్లు నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే వలలు ఆరబెట్టుకునేందుకు భారతీయ మత్స్యకారులను, ద్వీపంలోని చర్చికి వీసా లేకుండా సందర్శకులను అనుమతించేలా మాత్రం ఒప్పందం చేసుకున్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం నిర్ణయంపై అప్పటి తమిళనాడు సీఎం కరుణానిధి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 1976లో భారత్, శ్రీలంక మధ్య సముద్ర సరిహద్దుకు సంబంధించి మరో ఒప్పందం జరిగింది. దీనిలో భారత మత్స్యకారులు, ఫిషింగ్ ఓడలు శ్రీలంక స్పెషల్ ఫైనాన్స్ జోన్లోకి ప్రవేశించరాదని కరాఖండిగా పేర్కొబడింది. ఈ అంశం కచ్చతీవు ద్వీప వివాదానికి మరింత ఆజ్యం పోసింది. తమిళనాడు మత్స్యకారులు తీవ్ర అసహనానికి, ఆగ్రహానికి గురైనారు. 1977 ఎమర్జెన్సీ తర్వాత కచ్చతీవు ద్వీపాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని కోరుతూ తమిళనాడు శాసనసభలో తీర్మానం చేశారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా కచ్చతీవు ద్వీపం మీద సరైన దృష్టి పెట్టలేదు. భారత్ పై పట్టు సాధించేందుకు ఏ అవకాశాన్నీ చైనా వదలడం లేదు. దానిలో భాగంగానే భారత్ చుట్టూ అనేక సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకుంటుంది. అలాంటి చైనా చూపు భారత్ భూభాగానికి అతి సమీపంలో ఉన్న కచ్చతీవు ద్వీపంపై పడింది. కానీ మొన్నటి వరకు నిశ్శబ్దంగా ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ, అరుణాచల్ ప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు చైనా పేర్లు మార్చడంతో అకస్మాత్తుగా కచ్చతీవు వివాదాన్ని ఎన్నికల సమావేశంలో తెరపైకి తెచ్చారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి అడుగులు వేస్తోంది. అంటే ఒకేసారి తమిళ ప్రజల మన్ననలతోపాటు ఓట్లను సాధించవచ్చునని. అలాగే శత్రు ఆలోచనలను ముందే పసిగట్టి ఇక్కడ పై చేయి సాధించవచ్చునని. పథకం ప్రకారం గత వారం రోజులనుండి కచ్చతీవు ద్వీప విషయం పదేపదే మాట్లాడుతున్నారు. ఏదిఏమైనా ఎన్నికల వేళ డ్రాగన్ సరిహద్దు డ్రామాలు, దానిని రక్తికట్టించే పాలకుల ప్రయత్నాలు ప్రజలు గమనిస్తున్నారు.

# మహిళా పొదుపు భవితకు బాట



పొదుపు చాలా మంచి అలవాటు.. ఆదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితి వంటి కఠినమైన సమయాల్లో ఉపయోగించ బడుతుంది. పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బును సృష్టించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు. నేటి మహిళ కుటుంబ ఆదాయంలో భాగస్వామిని అవుతున్నది. అటు తాను ఎంచుకున్న జీవనాధారం లోనూ, ఇటు ఇంట్లోనూ తన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నది. అయితే చాలా మంది మహిళలు పొదుపు, మదుపుల విషయంలో అంత ఆసక్తి కనబరచడం లేదనేది నగ్న సత్యం. పొదుపు అంటే వచ్చే ఆదాయంలో ఖర్చులు పోను మిగిలిన దానిలో కొంత భవిష్యత్ అవసరాలకు వెనుకేసుకునే డబ్బు అనుకునేవి గత రోజులు . పొదుపు చేసాక మిగిలిందే ఖర్చు చేయాల్సిన పరిస్థితులు నేడు. పొదుపే భవిష్యత్తులో ప్రణాళిక వేసుకున్న అవసరాలకు, అంచనాలో లేని, ఆకస్మికంగా వచ్చిపడే అవసరాలకు, అలాగే రిటైర్మెంట్ జీవితానికి... ఇలా చాలా సందర్భాల్లో ఆదుకుంటుంది. పొదుపు, మదుపు... ఒకటేనని అపోహకు తావివ్వకుండా ఈ రెంటి మధ్య చాలా వ్యత్యాసం ఉందని గుర్తెరుగాలి. సాధారణంగా బ్యాంకు, పోస్టాఫీసుల్లో సేవింగ్ అకౌంట్, ఫిక్స్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, ఈపిఎఫ్, పిపిఎఫ్, సేవింగ్ సర్టిఫికెట్స్... ఇవన్నీ పొదుపు వర్గంలోకి వస్తాయి. ఇక వివిధ కంపెనీ వాటాలు, మ్యూచువల్ ఫండ్స్ వగైరాల్లో పెట్టే పెట్టుబడిని పొదుపు అనే కన్నా మదుపు అనడం సమంజసం. అలాగే ఎక్కువ వడ్డీ ఆశతో బిచాణా ఎత్తేసే కంపెనీలు, స్కీములలో పెట్టేది కూడా పొదుపు కాదు. పదవీ విరమణ తరువాత, లేదంటే ఇతరత్రా పెద్ద మొత్తంలో డబ్బు చేతికి అందినప్పుడు దాన్ని ఏక మొత్తంలో ఖర్చు పెట్టేయకుండా శేష జీవితం సజావుగా గడపడం కూడా పొదుపు లాంటిదే. అయితే క్రమం తప్పకుండా నిర్ణీత, ఆపై మొత్తం నిరంతరం పక్కన పెడుతూ ఉండే ప్రక్రియనే నిజమైన పొదుపు అని అనాలి. మనలో చాలా మందిలో పొదుపు అనగానే 'పిసినారి' తనం తో పోల్చుతారు. కానీ పొదుపు అనేది త్యాగం. వచ్చిన ఆదాయాన్నంతా ఖర్చు పెట్టేస్తే అప్పులు తప్పవు. అలాగే ఆదాయానికి మించి ఖర్చు చేసే తత్వం అలవాటుగా మారే ప్రమాదం లేకపోలేదు. అలా కాకుండా మన ఆదాయాన్ని బట్టి మన అవసరాలను అదుపులో పెట్టుకుని ఎంతోకొంతైనా సరే డబ్బు వెనకేసుకోవడం అలవర్చుకోవాలి. ఇందులో భాగంగా అనవసరం అనుకున్న ఖర్చులను తగ్గించుకోవడమో, కొన్ని సుఖాలను, సరదాలను త్యాగం చేయడమో చేయాలి. ఈ పొదుపుతో ఇంకాస్త డబ్బు ఆర్జించినట్టే అవుతుంది. అయితే పొదుపు విషయంలో కఠినం అనిపించినా నిర్ణయాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇతర ఖర్చుల ఒత్తిడికి తలొగ్గి, పొదుపు చేయాల్సిన మొత్తాన్నీ వ్యయం చేస్తే ఇక పొదుపు కొనసాగదు. అందుకే చేతికి డబ్బు రాగానే పొదుపు చేయాలనుకున్న మొత్తాన్ని ముందు పొదుపు చేసి, వెహికిల్ లోన్, హౌజింగ్ లోన్, క్రెడిట్ కార్డ్ వగైరా పేమెంట్లు ఉన్నట్లైతే అవి కూడా కట్టేసి ఆ తరువాతే మిగతా ఖర్చులు పెట్టాలి. మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు నిర్వహిస్తున్నాయి.

ఆడపిల్లలకు పిపిఎఫ్ తరహాలో సుకన్య సమృద్ధి యోజన గత సంవత్సరం అందుబాటులోకి వచ్చింది. దాదాపు అన్నీ బ్యాంకుల్లో మహిళలకు వివిధ సదుపాయాలను కల్పిస్తున్నాయి. వీరు నిర్వహించే సేవింగ్ అకౌంట్ లకు మినిమమ్ బ్యాలన్స్ అంటూ లేకపోవడం, లావాదేవీలకు సర్వీస్ ఛార్జీలు మినాహించడం, ఎక్కువ వడ్డీ అందించడం, ఇన్సురెన్స్ కల్పించడం మొదలైన ప్రయోజనాలు అందిస్తున్నాయి. వీరికి ప్రత్యేకంగా వివిధ అవసరాలకు, వ్యాపారాలకు లోన్స్ ఇవ్వడమే కాకుండా వడ్డీలో కూడా రాయితీలు ఇస్తున్నారు. దుస్తులు, గృహోపకరణాలు వగైరా కొనుగోళ్లవిషయంలో అనవసరపు ధాంబికాలకు పోకుండా అవసరంమైనవేమిటో చూసుకోవాలి. రోజువారి ఖర్చులను నిత్యావసరాలు, అదనపు ఖర్చులు, ఆస్పత్రి, మందులు... ఇలా రాసి పెట్టుకోవాలి. ఈ చిట్టా మన ఆదాయవ్యయాలను ప్రతిబింభించేలా ఉండాలి. ఐదేళ్లకు చేసిన పొదుపు, గృహ రుణాల చెల్లింపులు, పిల్లల స్కూల్ ఫీజులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు, మందులు, ఆస్పత్రి ఖర్చులు, స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చే విరాళాలు... వీటిపై ఇన్‌కం టాక్స్ మినహాయింపు ఉంటుంది. ఇదికాక ప్రత్యేకంగా మహిళలకు అదనంగా ఇన్‌కం టాక్స్ పరిమితి ఉంటుంది.

ఆధునిక మహిళలకు ప్రత్యేకంగా పలు ఇన్సురెన్స్ కంపనీలు మెడికల్ పాలసీలను అందిస్తున్నాయి. ఇన్సురెన్స్ ఉన్నా నగదు రహిత చికిత్స పొందనియెడల సదరు సంస్థలనుంచి పరిహారం పొందడానికి ఆస్పత్రి, మందుల బిల్లులు సకాలంలో పొందుపరచాల్సి ఉంటుంది. అనారోగ్యాలు, అకస్మిక ప్రయాణాలను ఊహించలేం. ఇవి మినహా రాబోయే ఆర్థిక అవసరాలకు ముందుగానే బడ్జెట్ తయారు చేసుకోవాలి. పొదుపు, మదుపుల పై చక్కని అవగాహన కలిగి తదనుగుణంగా వ్యవహరించాలి. అయితే మన సేవింగ్, ఇన్వెస్ట్మెంట్ లకు ఒక లక్ష్యం తప్పక ఉండాలి. అలాగే భవిష్యత్ అవసరాల ప్రాధాన్యత క్రమం తప్పకూడదు. ఒక్కొక్క అవసరానికి తగ్గట్టుగా పొదుపులో, మదుపులో ఒక్కో వ్యూహం ఎన్నుకోవాలి. వాటిని తరచూ సమీక్షించడం మరవద్దు. ఏతావతా క్రమం తప్పకుండా నిరంతరం పొదుపు చేయడం, పొదుపును కూడా అనివార్యమైన ఓ ఖర్చుగా పరిగణించి, తప్పనిసరిగా పొదుపు చేయడం చాలా కీలకం అని గుర్తించాలి.

# అంబేద్కర్ జీవితంలో ముఖ్య ఘట్టాలు

భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త, సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్రకారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్థ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి... 1891 ఏప్రిల్ 14న నాటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరం ఐన మహౌమ్ ఊరిలో రాంజీ మలోజి సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ, చివరి సంతానంగా జన్మించిన భీమ్ రావు, క్రమశిక్షణతో పెరిగి ప్రతిదినం రామాయణ, భారత, తుకారాం, మోరోపంత్ ల గీతాలు గానం చేసేవారు. ఆధునిక మహారాష్ట్రలో రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణంలో ఆయన కుటుంబం జీవించినందున, మరాఠీ నేపథ్యాన్ని కలిగి ఉన్నారు. వారి కుటుంబం శాకాహారం తీసుకునేది. మొహర్లు అస్పృశ్యులుగా, పరిగణింప బడిన కాలంలో, బాల్యం నుండి అంటరాని తనాన్ని ఎదుర్కొని, ఎన్నో అవమానాలకు గురైనారు. 1996లో ప్రాథమిక విద్య, ఏలిఫిన్స్టన్ హైస్కూల్ లో 1907లో ఎస్ ఎస్ ఎల్ సీ పూర్తి చేశారు. 1908లో 16వ ఏటనే రమా బాయ్ తో వివాహం జరిగింది. బరోడా మహారాజు షాయాజీ గాయేక్వాడ్ ద్వారా 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో ఏలిఫిన్స్టన్ కళాశాలలో బిఏ ఉత్తీర్ణులు అయినారు.

1913లో రాజుగారి ఆర్థిక సాయంతో కొలంబియా యూనివర్సిటీలో చేరారు. 1915 - 16 లో ఎం. ఏ, పీహెచ్ డీ సాధించారు. 17 లో తిరిగి వచ్చి మహారాజు మిలిటరీ కార్యదర్శిగా పనిచేశారు. కొల్హాపూర్ మహా రాజు సాహు మహారాజ్ సహాయంతో, "మూక్ నాయక్" పక్ష పత్రికకు సంపాదకత్వం వహించారు. సాహూ మహారాజ్ సాయంతో



1920లో విదేశీ చదువులకు పయనమయ్యారు. 22 లో బారిస్టర్ ఎట్ లాకు ఆహ్వానం అందింది. 27మార్చి 20న మహద్ చెరువు నీరు స్వీకరించి పోరాటం జరిపారు. 27లో "బహిష్కృత భారతి""" మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించారు. 27 డిసెంబర్ 25న "మనుస్మృతి"ని దహనం చేశారు. 1930లో నాగపూర్ ప్రసిద్ధ ఉపన్యాసం గావించారు. 30 నవంబర్ 12న మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. 2వ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు విషయంలో మహాత్మా గాంధీతో తీవ్రంగా విభేదించారు. 32 లో రాంసే మెక్ డొనాల్డ్" కమ్యునల్ అవార్డు" ప్రకటన ద్వారా ప్రత్యేక నియోకవర్గాల ప్రతిపాదన జరిగింది. పూనా ఒప్పందం ద్వారా కమ్యునల్ అవార్డు కన్నా ఎక్కువ స్థానాలు వుమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. 35 మార్చి 24న రమాబాయ్ మరణించింది. 36లో " కుల నిర్మూలన" గ్రంథాన్ని రచించారు. 42 జూలై 18న షెడ్యూలు కులాల ఫెడరేషన్ ను స్థాపించారు. 42 నుండి 46 వరకు వైస్రాయి క్యాబినెట్ లో "కార్మిక మంత్రి"గా పని చేశారు. 47 ఆగస్టు 3న "న్యాయశాఖ మంత్రి"గా బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 19న "రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్" గా నియమితులైనారు. 48 ఏప్రిల్ 15న తమ 55వ ఏట బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శారదా కబీర్ ను ద్వితీయ వివాహ మాడారు. 50 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. 51 లో న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. 52 లో ముంబాయి శాసన సభ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 56 అక్టోబర్ 14న నాగపూర్ లో "బౌద్ధ మతం" స్వీకరించారు. డిసెంబర్ 6న ఢిల్లీలో పరమ పదించారు. అంబేద్కర్ మరాఠీ, హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, పాళీ, సంస్కృతం, బెంగాలీ, పర్షియన్, ఫ్రెంచ్, జర్మన్ తదితర భాషలలో ప్రావీణ్యత సాధించడమే కాక పాళీ - ఇంగ్లీష్ నిఘంటువు కూడా రాశారు. ఆయనను ఒక వ్యక్తిగా కాక, శక్తిగా, మహోద్యమంగా, విద్యావేత్తగా, సాంఘిక సంస్కర్తగా, స్వతంత్ర ప్రతిభకు చిరునామాగా, సాహిత్య వ్యాప్తికి నిరంతర కృషి సల్పి, మానవత్వాన్ని, సకల జన సంక్షేమాన్ని కోరిన భారత రత్నంగా, ప్రతి భారతీయుడు పూర్తిగా స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంది...

# తాపసి రమణ మహర్షి

ఆది 1879వ సంవత్సరం డిసెంబర్ 29వ తేదీ. దక్షిణ భారతావని లోని తమిళనాట తిరుచ్చులీ క్షేత్రం. శివుని పంచమూర్తులలో నటరాజ ఆనందమూర్తి ఆవిర్భావాన్ని పురస్కరించుకుని, జరుపుకున్న ఆరుద్ర దర్శనం' అనే ఉత్సవ సందర్భం. శ్రీభూమినాథేశ్వర ఆలయ సంబంధ ఆలంకృత ఉత్సవ మూర్తులను రథంపై వీధుల గుండా ఊరేగించిన ఉత్సవ సమయం. కొనసాగుతున్న ఉత్సవ క్రమంలో అర్ధరాత్రి దాటాక డిసెంబర్ 30నాటి తొలి గంటలో కోవెలను ఆనుకుని ఉన్న ఇంటిలో ఒక మగ శిశువు జన్మించాడు. సుందరం అయ్యర్, ఆళగమ్మ దంపతులకు కలిగిన ఆ బాలునికి .. "వేంకటేశ్వరన్" అని పేరు పెట్టారు. ఆ బాలుడే తర్వాతి కాలాన "భగవాన్ రమణ మహర్షి" అని ఖ్యాతి గడించాడు. బాలుని బాల్యం సాధారణంగా సాగింది. తండ్రి మందలింపు తో ఒకమారు పక్క గుడిలో జగన్మాత విగ్రహం వెనుక దాగి ఉన్నాడు. తెలియని వయసులో ప్రాపంచిక సంకటాల నుండి ఉపశమన లక్ష్యంతో దైవసన్నిధిని ఆశ్రయించడం భవిష్యత్ జీవితానికి సంకేతం. అద్భుత జ్ఞాపక శక్తి కారణంగా పాఠశాలలో విన్నవన్ని వెంటనే అప్పచెప్పేవాడు. యువకునిగా పెరియ పురాణం (శివభక్త విలాసం) గ్రంథాన్ని పఠించారు. శివునికి ధన ప్రాణమానాలను సమర్పించిన 63 నాయనార్ల గాథల పట్ల దివ్యావేశానికి లోనై, త్యాగభరితమై సాయుజ్యానికి దారితీసే గాథలకు పరవశుడై, సాధుమార్గ అన్వేశి అయినారు. నాటినుండి ఆయనలో దివ్య ప్రేరణ కలిగింది. రామస్వామి అనే వ్యక్తిని ఎక్కడనుండి వస్తున్నారని ప్రశ్నించి ," ఆరుణా చలం" , నుండి అని సమాధానం పొందగా, ఆయన ఏదో తెలియని అనుభూతికి లోనైనారు. నాటి నుండి ప్రాపంచిక విషయాల పట్ల విముఖులు కావడం ప్రారంభమైంది. 1896 ఆగస్టు 29న చదువుల పట్ల నిరాసక్తత కలిగి, ఇల్లు వదిలి స్కూల్ ఫీజు కు 5రూపాయలు అన్న వద్ద తీసుకుని, ఉదాత్తమైన ఆశయ సాధనకోసం వెళు తున్నానని 3 రూపాయలు మాత్రమే వెంట ఉంచుకుని, లేఖ వదిలి వెళ్ళి, దైవ మార్గ నిర్దేశత్వంతో, కష్ట నష్టాలకులకు ఓర్చి, సుదీర్ఘ ప్రయాణానంతరం సెప్టెంబర్ 1న ఆరుణోదయ వేళలో . . . ఆరుణాచలంలో మంగళ ప్రద మంగళవారం మంచి ఘడియలో పాదం మోపి, ప్రాకార ద్వారాలు, గర్భాలయం సహా బార్ల తెరిచి ఉన్న శ్రీఆరుణాచలేశ్వర ఆలయ ప్రవేశం చేశారు. మహాలింగాలింగనం ద్వారా ఆత్మ సమర్పణం చేసుకున్నారు. నాటి అరుణాచల ఆగమనం నుండి నేటి రమణాశ్రమంగా రూపు దిద్దుకున్న గిరి దక్షిణ పాదంలో స్థిరపడి, 1950 , ఎప్రిల్ 14 మహా నిర్యాణం వరకు 54 ఏళ్ళు, బ్రాహ్మణ స్వామిగా చిరపరిచితులై, తమకు ప్రియమైన అరుణగిరి పొలిమేర దాటనే లేదు. స్వామి ఉనికిని గురించి తెలుసుకున్న తల్లి అళగమ్మ, ఇంటికి వెళదామని అర్థించ గా,.. "కర్త వారివారి ప్రారబ్ధానుసారం జీవులనా డించును. జరుగనిది ఎంత ప్రయత్నించినను జరుగదు. జరుగునది ఎవరెంత యడ్డు కున్నను జరుగనే జరుగును. ఇది సత్యము. కనుక మౌనముగ ఉండుటయే ఉత్తమము"... అని కాగితంపై రాయగా , ఆమె ఖిన్నవదనయై వెనుతిరుగారు. రమణులు గిరిపై విరూపాక్ష గుహలోనే 17 ఏళ్ళ వాసాన్ని గడిపారు. 1916లో రమణులు విరూపాక్ష నుండి స్కందాశ్రమానికి మారారు. తల్లి అక్కడున్న అందరికీ వండి పెట్టగా , ఆమెకు అనుక్షణం వైరాగ్యాన్ని బోధించారు. 1920లో తల్లి ఆరోగ్యం క్షీణించగా , ఆమను కంటికి రెప్పలా కాపాడుతూ, 22లో రమణుల హస్త మస్తక సంయోగ దీక్ష ద్వారా అళగమ్మకు దేహ విముక్తి కలిగించారు . ఆమెకు స్పృహ ఉన్నంత వరకు వేదాంత బోధ చేస్తూ, చివరగా తమ కుడి చేతిని ఆమె హృదయం పైన, ఎడమ చేతిని శిరస్సుపైన ఉంచి, తదేక దృష్టితో వీక్షిస్తూ, మోక్షాన్ని ప్రసాదించారు .

## రవిని పరామర్శించిన సిపిఐ నాయకులు



**వాస్తవ నేస్తం,బోనకల్:** మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బొట్టు రవి ఇటీవల ప్రమాదానికి గురై ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం రవిని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు పరామర్శించి, ఆరోగ్య వివరాల అడిగి తెలుసుకున్నారు. రవిని పరామర్శించిన వారిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, యంగల గిరి, సాగర్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

### - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** జాతీయ రహదారి 44 పై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శనివారం గుండెపోటుతో మృతి చెందిన ఆదిలాబాద్ పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ భానోత్ అక్షయ్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పరామర్శించారు. సిబ్బందిని కోల్పోవడం చాలా బాధాకరమని తన విచారాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కొడుకుని కోల్పోయిన బాధ తల్లికి మాత్రమే తెలుస్తుందని దానిని అర్థం చేసుకోగలరని కంటతడితో స్వర్గీయ భానోత్ అక్షయ్ పార్థివ దేహం పై పుష్పగుచ్ఛంతో నివాళులర్పించారు. ప్రభుత్వపరంగా వచ్చే లబ్ధిని త్వరగా చేకూరేలా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. తక్షణ సహాయం కింద రూ.20,000/- ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్, డిస్టిక్ పోలీస్ కార్యాలయం సిబ్బంది, నార్నూర్ సర్పంచ్ గజానన్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఫ్రెండ్లీ కంటెస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మూడు ఎంపీ స్థానాలకు అభ్యర్థుల్ని ఖరారు చేయలేకపోయారు. ఇందులో కరీంనగర్, ఖమ్మం నియోజకవర్గాలతో పాటు హైదరాబాద్ కూడా ఉంది. నిజానికి హైదరాబాద్ కు అభ్యర్థిని ఖరారు చేయడం అనేది పెద్ద విషయం కాదు. ఎందుకంటే ఆ స్థానంపై అసలు ఏ పార్టీ కూడా ఆశలు పెట్టుకోలేదు. కానీ అభ్యర్థుల కసరత్తు ప్రారంభమైన మొదట్లో కాంగ్రెస్ పార్టీ నేతలు హడావుడి చేశారు. సానియా మీర్జాను నిలబెట్టి ఓవైసీకి చెక్ పెడతామన్నట్లుగా మీడియాకు లీకులు ఇచ్చారు. ఆమె కాకపోతే ఓవైసీలపై అలుపెరగకుండా పోరాటం చేస్తున్న నాంపల్లి నేత ఫిరోజ్ ఖాన్ ను అభ్యర్థిగా ఖరారు చేస్తామన్నారు. ఇక అజహరుద్దీన్ ఉండనే ఉన్నారు. అయితే ఇప్పుడు ఓ బీసీ హిందూ నేతను ఖరారు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీనికి కారణం మజ్లిస్ అధినేత ఓవైసీని గట్టున పడేయడానికేనన్న విశ్లేషణ ప్రారంభమయింది. హైదరాబాద్ స్థానాన్ని బీజేపీ ఈ సారి చాలా సీరియస్ గా తీసుకుంది. సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్న కొంపెల్ల మాధవీలత అనే నేతకు టిక్కెట్ ఇచ్చారు. ఆమె పాతబస్తీలో పుట్టి పెరిగారు. తర్వాత వృత్తి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్లినా మళ్లీ తిరిగి వచ్చి పాతబస్తీ కేంద్రంగానే సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె హిందూ ఓటర్లను ఏకం చేసే కార్యాచరణతో ముందుకు వెళు_న్నారు. ఈ క్రమంలో ఈ సారి హైదరాబాద్‌లో గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ బలమైన ముస్లిం అభ్యర్థిని రంగంలోకి దించితే.. ఓవైసీకి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయన్న అభిప్రాయం గట్టిగా వినపి?స్తోంది. హిందూ ఓట్లు చీలి పోవడం వల్లనే మజ్లిస్ ఏకపక్ష విజయాలను నమోదు చేస్తూ వస్తోంది. ఇలాంటి సమయంలో గట్టి ముస్లిం అభ్యర్థిని పెడతారన్న ప్రచారంతో ఓవైసీ అప్రమత్తమై... కాంగ్రెస్‌తో లోపాయికారీ ఒప్పందానికి వచ్చారన్న అభిప్రాయం వినపి?స్తోంది. అందుకే ఇప్పుడు హిందూ ఓట్లను చీల్చేలా.. హిందూ అభ్యర్థిని నిలబెట్టేలా కాంగ్రెస్ చూస్తోందని అంటున్నారు. అలా కాకపోతే.. బలహీనమైన ముస్లిం అభ్యర్థిని ఖరారు చేస్తారని చెబుతున్నారు. బిజెపి అభ్యర్థి కొంపెల్ల మాధవీలత గట్టి పోటీ ఇస్తుందని ఎంఐఎం పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ తరపున బలహీనమైన అభ్యర్థిని బరిలోకి దించాలని ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ విజ్ఞప్తి చేసినట్లు కాంగ్రెస్ వర్గాలో ప్రచారం సాగుతోంది. హైదరాబాద్‌లో ఎంఐఎంకు సహకరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఇతర సీట్లలో ముస్లిం ఓట్లను పొందవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. ఇక్కడ బిసి అభ్యర్థిని బరిలో దించితే ఎలా ఉంటుందన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ సమాలోచనలు చేస్తున్నట్టుగా సమాచారం. అందులో భాగంగా ఇప్పటికే పలువురు ముస్లిం నాయకుల పేర్లు పరిశీలనకు వచ్చినా వాటిని పక్కనబెట్టి బిసి అభ్యర్థిని ఇక్కడి నుంచి బరిలోకి దింపే అవకాశం ఉంది. ఎలాగూ హైదరాబాద్ సీటులో కాంగ్రెస్ గెలవదు.. ఇతర చోట్ల మజ్లిస్ మద్దతు ఇస్తే పధ్నాలుగు సీట్లలో గెలవడానికి అవకాశం ఉంటుందన్న సమీకరణాలు వేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో మజ్లిస్‌కు ఏడుగురు ఎమ్మెల్యేల బలం ఉంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం స్థిరంగా ఉందని అనిపించుకోవడానికైనా మజ్లిస్ సపోర్ట్ అవసరం అని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని అనుకోవచ్చు. హైదరాబాద్ పాతబస్తీలో పాతుకుపోయిన మజ్లిస్ ఇటీవల బలహీనపడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కంచు కోటల్లాంటి నియోజకవర్గాల్లో మజ్లిస్ గట్టి పోటీ ఎదుర్కొంది. ఎవరూ పోటీ లేకపోయినా.. ఇలాంటి పరిస్థితి ఉంటే.. తమకు పోటీగా మరో పార్టీ వస్తే.. మజ్లిస్ కు వచ్చే ఫలితాల గురించి చెప్పాల్సిన పని లేదు. అయితే మజ్లిస్ పై ఓటర్లకు మొహం మొత్తుతున్న వాతావరణం కనిపిస్తోంది. ఇటీవలి ఎన్నికల్లో యాకత్పురా, మలక్ పేట, నాంపల్లిలో గట్టి పోటీ ఇచ్చారు. యాకత్పురా స్థానంలో ఎనిమిది వందల ఓట్ల తేడాతోనే మజ్లిస్ అభ్యర్థి బయటపడ్డారు. బీఆర్ఎస్ తో పాటు ఇతర హిందూ అభ్యర్థులు ఓట్లు చీల్చడంతోనే అది సాధ్యమయింది.

# అమలు కానీ హామీలతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ





### పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి

**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణంలో నల్గొండ పార్లమెంట్ బీఆర్. ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తో కలిసి ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు, వైస్సార్ హయాంలోనూ జల దోపిడీ జరుగుతున్న నోరు మూసుకున్న మీరు కాదా అని అన్నారు. ఆరోగ్యం బాగాలేకున్నా రైతుల కోసం తిరుగుతున్న పోరాటయోధుడు కేసీఆర్ అని కితాబిచ్చారు. జేబులో కతెర పెట్టుకునే వాడు జేబు దొంగే అని, మంది లాగులు ఊడగొట్టి ఏమి చూస్తావని సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించారు. సీఎం అయింది దీని కోసమేనా అని ధ్వజమెత్తారు. కేసులు పెడితే ఏమవుతుందని కేసులకు భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదన్నారు. పార్టీ లేకుండా చేయడం నీవల్ల కాదని ఇద్దరు సీఎం లను మడత పెట్టి కొట్టిన ఘనత కెసిఆర్ ది అన్నారు.తమ హయాంలో 24 గంటలు కోత లేకుండా నాణ్యమైన విద్యుత్ ను ఇచ్చామని కానీ నేదిజనరేటర్ కొనడానికి రైతులు బారులు తీరాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మార్పు ఉన్నవి వుండబీకడమా అని ధ్వజమెత్తారు. మేము అధికారంలో ఉండగాఎవరి కోసం ఏ స్కీమ్ పెడదాం అని ఆలోచించాం, కానీ వీళ్ళు పొద్దున్న లేస్తే అన్నీ దొంగ మాటలే అన్నారు. రేవంత్ లాగానే ఉత్తమ్ కూడా ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. కాంగ్రెస్ 60 ఎండ్ల దుర్మార్గం పాలన చేస్తే ఫ్లోరోసిస్ అవతరించిందని కేసీఆర్ సీఎం అయి నల్గొండలో ఫ్లోరైడ్ ను పారదోలారన్నారు. ఆనాడు నల్లగొండలో 3 నుంచి 4 లక్షల ధన్యమే పండగా.. నేడు 40 లక్షల ధాన్యం పండించి దేశానికి నల్లగొండ ధాన్యగారం అయిందని అది బీఆర్ ప్రభుత్వం కృషే అన్నారు.ఎన్నికల్లో ఓటు వేయించుకుని అబద్ధపు పాలన చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో420 హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. డిసెంబర్ 9 నుంచి ఇస్తానన్న ఆరు గ్యారంటీ లు రైతుబంధు 15 వేలు, అన్ని పంటలకు ఇస్తాన్నన రూ.500/- బోనస్ ఎటు పోయే అని ప్రశ్నించారు.కాంగ్రెస్ హామీలు అడిగితే కెసిఆర్ నూ బొంద పెట్టాలని,రుణమాఫీ అడిగితే. బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.మాట ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ఎప్పుడైనా చేయగలిగిందే చెప్పాడని చేపిందే అమలు చేసి చూపించాడన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమ కేసులు పెడుతున్నారని పోలీసులను అడ్డం పెట్టుకునే పాలన చేసే అక్రమ కేసులు పెట్టే మీరు రండలని దుయ్యబట్టారు.కెసిఆర్ పాలన లో ప్రజలకు అవసరం అయినా పథకాలు ఇచ్చే ప్రయత్నం జరిగిందన్నారు.బిఆరెస్ కార్యకర్తలనూ వేదిస్తే ఊరుకోమని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీళ్ల ముచ్చట అడిగితె అర్థం కావట్లేదు అట అని.ఉత్తమ్ పెద్ద అసమర్థుడు అన్నారు.కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్టాలు మరింత పెరిగాయనివీటినే ప్రజల్లోకి విసతృతంగా తీసుకెళ్లాలన్నారు.గుజరాత్ మోడల్ పాలన అంటే. దుర్మార్గలే అన్నారు.కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ,బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ ఉన్నత విద్యా మండలి సభ్యులు ఉంటే నరసింహారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

### - ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి సుభాష్ రాథోడ్





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ఎంపీ అభ్యర్థిగా గెలిచి జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆదిలాబాద్ పార్లమెంట్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి, మాజీ బీజేపీ సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుభాష్ రాథోడ్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లాలోనీ ముఖ్ర(కే), ముఖ్ర(బి) తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ ఎన్నో సార్లు అవకాశం ఇచ్చారు. వారు సొంత ప్రయెజనాలు తప్ప ఎక్కడ అభివృద్ధి చేయలేదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లకు పైగా అవుతున్న ఇప్పటికి మట్టి రోడ్లు కూడా లేని గ్రామాలు ఉన్నాయనీ అన్నారు. తాను గెలిచిన వెంటనే ముందుగా గ్రామాలకు రోడ్ల సౌకర్యం కోసం ప్రణాళిక తయారు చేసి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. గత పాలకులకు ఎన్ని అవకాశాలు ఇచ్చిన లాభం లేదని వారి వల్ల ఏమీజరగదని అన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి పెద్ద ప్రాజెక్టు అంటూ జిల్లాకు ఏమి తీసు ఖరాలేదని అన్నారు. గ్రామాల్లో వర్షాకాలంలో ఉండే పరిస్థితి చూసి ఓటు వేయాలని అన్నారు. ఇప్పుడు గొప్పలు చెప్పి నాయకుల కోసం ఓటు అడిగే కొంతమంది నాయకులు ఎన్నికలు కాగానే ఐదేళ్లు కనిపియకుండ పోతారని అన్నారు. తన స్వార్థం కోసం పార్టీలు మారే వారు ఇప్పుడు కూడా పార్టీలు మారరని గ్యారెంటీ ఏమిటని అన్నారు. ఏ పార్టీ గాలి ఉంటే ఆ పార్టీలో దూకే నాయకుల వల్ల అభివృద్ధి కాదనీ, స్వార్థం కోసం పదవీ కోసం పార్టీలు మారుతారని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గెలిచిన వెంటనే జిల్లా పరిస్థితి వివరించి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. దేవాదాయ శాఖ నుండి నిధులు తీసుకొచ్చి ధర్మం కోసం కూడా పనిచేస్తానని అన్నారు. గుళ్ళకి చందాలు చేసే కంటే హక్కుగా వచ్చే ప్రభుత్వ నిధుల ద్వారా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలు పవార్, చంద్రకాంత్, గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యోగుల రిటైర్మెంట్‌లో మార్పులు




**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల వయో పరిమితి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అధికారులు ప్రాథమికంగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల వయోపరిమితిని 61 ఏళ్లకు పెంచిన విషయం తెలిసింది. దీంతో మూడేళ్లపాటు రిటైర్మెంట్లు నిలిచిపోయాయి. గత మార్చి 30 నుంచే మళ్లీ ఉద్యోగ విరమణలు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ నిర్ణయంపై నిరుద్యోగులు తీవ్ర నిరసన తెలిపారు. అయినా కేసీఆర్ సర్కార్ తన నిర్ణయాన్ని కొనసాగించింది.ఇక రేవంత్ సర్కార్ ఉద్యోగుల వయోపరిమితి విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. కేసీఆర్ సర్కార్ నిర్ణయాన్ని కొనసాగిస్తూనే ఉద్యోగ ఖాళీలు పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్యోగుల వయో పరిమితి 61 ఏళ్లు లేదా 33 ఏళ్లుగా ఉండేలా కసరత్తు చేస్తోంది. ఏది ముందు అయితే దానిని పరిగణనలోకి తీసుకునేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. చిన్న వయసులో ఉద్యోగాలు సాధించినవారు 61 ఏళ్ల నిబంధన కారణంగా 33 ఏళ్లకుపైగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు శాఖల్లో ఖాళీలు ఏర్పడడం లేదు. దీంతో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈమేరకు అధికారంలోకి వచ్చింది. ఇప్పటికే గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్ష ఫలితాలను ప్రకటించి నియామక పత్రాలు అందించింది. ఈ పోస్టులను రేవంత్ సర్కార్ తన ఖాతాలోనే వేసుకుంది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రచారం చేసుకుంటోంది. గ్రూప్?1, 2, 3, 4 నోటిఫికేషన్ల ద్వారా మరో 15 వేల వరకు పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. మొత్తంగా 60 వేల పోస్టులు మాత్రమే భర్తీ కానున్నాయి. ఇంకా 1.40 లక్షల పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖల్లో ఖాళీలను గుర్తించడంతోపాటు, రిటైర్మెంట్లు పెంచే విధంగా నిబంధనలు సవరించాలని భావిస్తోంది.ఉద్యోగుల రిటైర్మెంట్ నిబంధనలపై త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతుందని సమాచారం. ఈమేరకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి కూడా ఎలాంటి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండదని ప్రభుత్వం భావిస్తోంది.

# వడగాలులతో హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం

ఏప్రిల్ మొదటి వారంలోనే టెంపరేచర్ 40 డిగ్రీలు దాటిపోయింది. మే నెలలో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని ఇప్పటికే హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ వేడి అలసట, డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. అంతేకాదు ఈ మండుటెండల్లో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించేందుకు, రక్త ప్రవాహం సరిగ్గా జరిపేందుకు గుండె మరింత కష్టపడాల్సి ఉంటుంది. దీనిపై అధిక ఒత్తిడి పడినప్పుడు కార్డియోవాస్క్యులార్ కేర్ సరిగ్గా లేకపోవడం హార్ట్ ఎటాక్‌కు దారితీస్తుంది. అయితే హీట్ వేవ్, హార్ట్ ఎటాక్ మధ్య సంబంధం ఏంటి? వేడి గాలులు ఇందుకు ఎలా కారణం అవుతున్నాయి? స్పెసిఫిక్ టెంపరేచర్స్‌లో హ్యూమన్ బాడీ పర్ఫెక్ట్‌గా పనిచేస్తుంది. కానీ అధిక ఉష్ణోగ్రతలు నమోదైతే జీవక్రియలో మార్పులు చోటుచేసుకుంటాయి. అవయవాల పనితీరులో లోపాలు తలెత్తుతాయి. చెమట పెరుగుతుంది. శరీరం నుంచి నీరు ఎక్కువగా కోల్పోయి డీహైడ్రేషన్ అయిపోతుంది. ఈ సమయంలో చర్మానికి రక్తప్రవాహాన్ని పెంచేందుకు హార్ట్ వేగంగా పంప్ చేయాల్సి ఉంటుంది. అలాంటప్పుడు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థలు ఉన్న వ్యక్తులు ఈ ఒత్తిడిని తట్టుకోగలరు కానీ కార్డియోవాస్క్యులర్ డిసీజ్ లాంటి గుండె సంబంధిత అనారోగ్యం కలిగిన వారు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అధిక చెమట, బలహీనత, చర్మం చల్లబడిపోవడం, మూర్ఛ, వాంతులు హీట్ స్ట్రోక్ లక్షణాలు.కాగా తక్షణ వైద్య సహాయం అవసరం. లేదంటే గుండెపోటు వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తాయి. 1. వేసవిలో గుండె సంరక్షణ కోసం హైడ్రేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వండి. ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ మెయింటెన్ చేస్తూ, వేడి వాతావరణంలో అధిక శ్రమను నివారించండి. హార్ట్ పేషెంట్స్ డాక్టర్లు సూచించిన మందులు రెగ్యులర్‌గా తీసుకోవాలి. 2. సమ్మర్‌లో డైయురెటిక్స్ వంటి మందులు తీసుకునే రోగులలో అలసట, డీహైడ్రేషన్ ఫీలింగ్ అధికంగా ఉంటుంది. స్వెటింగ్ అధికంగా ఉంటుండటంతో మెడిసన్ డోస్ అడ్జస్ట్ చేయాల్సిన అవసరం ఉంది. 3. అధిక ఉష్ణోగ్రతల సమయంలో హెవీ వర్కవుట్ లేదా ఫిజికల్ యాక్టివిటీ హార్ట్ స్ట్రోక్ అవకాశాలను పెంచుతుంది. 4. విపరీతమైన వేడికి గురికావడం మైకం, మూర్ఛకు దారి తీస్తుంది. అందుకే గుండె సమస్యతో బాధపడుతున్న రోగులు వేడి సమయంలో ఎక్కువగా శ్రమించకూడదు. తగినంత నీరు తీసుకుంటూ ఇంటి లోపలే ఉండాలి.



## తీవ్రమైన తలనొప్పికి అద్భుత సూత్రం

తలనొప్పి అనేది చాలా గంటలపాటు మిమ్మల్ని ఇబ్బంది పెట్టే సమస్య. వేసవిలో, బలమైన సూర్యకాంతి కారణంగా తలనొప్పి సమస్య తరచుగా సంభవిస్తుంది. కొంత మంది దీనిని వదిలించుకోవడానికి మందులు వాడుతుంటారు.కానీ మీకు కావాలంటే, మీరు మందులు లేకుండా కూడా తలనొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. కొన్ని ఇంటి నివారణలు దీనికి సహాయపడతాయి. ఈ సింపుల్ హెూం రెమెడీస్ మీ తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. హైడ్రేటెడ్ గా ఉండండి: తలనొప్పి సమస్యను వదిలించుకోవడానికి, ప్రతిసారీ మందులు తీసుకోవాల్సిన అవసరం లేదు. మీరు కొన్ని ఇంటి నివారణల నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వేసవి కాలంలో తలనొప్పి రాకుండా ఉండాలంటే నిరంతరం నీటిని తాగుతూ ఉండండి. డీహైడ్రేషన్ కూడా తలనొప్పికి కారణమవుతుంది. డీహైడ్రేషన్ ఆలోచనా విధానాన్ని, పని విధానాన్ని ప్రభావితం చేస్తుందని ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌లో చెప్పబడింది. ఇది తలనొప్పికి కారణం కావచ్చు. తలనొప్పి విషయంలో నీళ్లు ఎక్కువగా తాగటం మంచిది. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం ద్వారా తలనొప్పి సమస్య నుంచి బయటపడవచ్చు.



గాడ్జెట్‌ల నుండి దూరం పాటించండి: ఈ రోజుల్లో మనం ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్ లేదా టీవీ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను నిరంతరాయంగా ఎక్కువ గంటలపాటు ఉపయోగిస్తాము. దీని వల్ల కూడా తలనొప్పి సమస్య రావచ్చు. మీరు ఎక్కువ గాడ్జెట్‌లను ఉపయోగిస్తుంటే, ఎప్పటికప్పుడు మీ కళ్లపై నీళు చల్లుకుంటూ ఉండండి. ఇది చాలా ఉపశమనాన్ని కలిగిస్తుంది. కాసేపు కళ్లు మూసుకోండి: తలనొప్పి సమస్య తగ్గకపోతే కాసేపు కళ్లు మూసుకుని విశ్రాంతి తీసుకోండి. ఇది చాలా వరకు ఉపశమనం అందిస్తుంది. నొప్పి ఇంకా తగ్గకపోతే, వైద్యుడిని సంప్రదించండి.ఘాటైన వాసనలకు దూరంగా ఉండండి: కొన్నిసార్లు రూమ్ ఫ్రెషనర్, అగరబత్తులు లేదా పెర్ఫ్యూమ్ బలమైన వాసన కూడా తలనొప్పికి కారణం కావచ్చు. ఇలాంటి వాటిని వీలైనంత తక్కువగా వాడండి. ఇది తలనొప్పి సమస్యను పరిష్కరించగలదు. మీరు దానిని ఉపయోగించినప్పటికీ, కొంత సమయం పాటు దూరం ఉంచండి. కెఫీన్‌ను నివారించండి: మీకు తలనొప్పి ఉంటే, కెఫిన్ ఉన్న వాటిని తినకుండా ఉండేందుకు ప్రయత్నించండి. దీంతో తలనొప్పి సమస్య పెరుగుతుంది. మీకు కావాలంటే, మీరు మజ్జిగ వంటి చక్కెర లేని, ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవచ్చు. ఇది నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది.

## వేసవిలో చెమటలు పట్టడం ఆరోగ్యానికి మంచిదా?



వేసవిలో చెమట పట్టడం అనేది కామన్. కానీ చాలా మంది చెమటలను చూసి కూడా భయపడిపోతుంటారు. ఏంటీ నాకు ఉన్నట్టుండి అధికంగా చెమటలు పట్టేస్తున్నాయి.ఇది అనారోగ్య సమస్యనా అని టెన్షన్ పడిపోతుంటారు. అయితే అసలు వేసవిలో చెమట రావడం అనేది ఆరోగ్యానికి మంచిదా? లేక చెడ్డదా అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. అయితే సమ్మర్‌లో చెమటలు పట్టడం ఆరోగ్యానికి మంచిదే అంటున్నారు వైద్యులు. ఒక మంచి రోగనిరోధక వ్యవస్థ నేరుగా చెమటతో మంచి సంబంధం కలిగి ఉంటుంది, అందువల్ల ప్రతీవ్యక్తికి సమ్మర్‌లో తప్పని సరిగా చెమటలు పట్టాలి అంటున్నారు. చెమట పట్టిన ప్రతిసారీ మన శరీరంలో ఉన్న విషపూరిత పదార్థాలు బయటకు వెళ్లిపోతాయంట దీని వలన మన ఆరోగ్యం బాగుంటుందని, ఎలాంటి ఇన్ఫెక్షన్స్ రాకుండా ఉంటాయంట. అంతేకాకుండా, చెమట అనేది మన శరీరం నుంచి ఉప్పును తొలిగిస్తుంది. ఇది గుండెకు చాలా మంచిదంట. అలాగే చెమట వెళ్లిపోవడంతో మన మనస్సు రిఫ్రెష్‌గా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ పెరుగుతోంది. అలాగే చెమట ద్వారా మన శరీరంలో ఉండే చిన్న చిన్న రంధ్రాలు తెరుచుకొని మురికి మలినాలు, బ్లాక్ హెడ్స్, ఆయిల్, మొటిమలు లాంటి సమస్యలను దూరం చేస్తుందంట. అందువలన చెమటలు అనేవి ఆరోగ్యానికి మంచివే అంటున్నారు వైద్యులు. అయితే కొంత మంది భయం, టెన్షన్, ఆందోళన మొదలైన స్థితిలో శరీరం కూడా చెమటలు పట్టిస్తుంది. శారీరక శ్రమ పెరిగినప్పుడు, సూర్యకాంతి పెరిగినప్పుడు, గదిలో గాలి వీచనప్పుడు, విపరీతమైన చెమటలు పట్టేస్తుంటాయి. దీంతో కొందరు నాకేదో అయిపోతుందని భయానికిలోను అవుతారు. అయితే దీని గురించి భయపడాల్సిన పని లేదు. చెమట ద్వారా శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది.ఈ చెమట ఎలా వచ్చినా అది శరీరానికి మంచిదే, ఒక వేళ అతిగా చెమటలు వచ్చి, ఇబ్బందిగా అనిపిస్తే గ్లాస్ వాటర్ తాగాలని సూచిస్తున్నారు నిపుణులు.

## కోడిగుడ్డు తింటున్నారా?



కోడిగుడ్డు అంటే ఇష్టం లేనివారు ఉంటారా? ఆమ్లెట్, ఉడకబెట్టిన గుడ్డు, లేదా పచ్చి గుడ్డును తాగడం అయినా చేస్తుంటారు చాలా మంది. జిమ్ కు వెళ్లేవారికి వరం కోడిగుడ్డు.అయితే ప్రతి రోజు ఒక గుడ్డు తినాలి అంటారు వైద్యులు. ఇందులో ఉంటే ప్రోటీన్లు, విటమిన్లు చాలా వరకు ఉపయోగపడుతాయి. అందుకే రోజు గుడ్డు తినే వారి సంఖ్య అత్యధికంగా ఉంటుంది. అయితే కొన్ని వ్యాధులతోటి బాధ పడేవారు మాత్రం గుడ్డుకు దూరంగా ఉండాలట. ఇంతకీ ఎవరు దూరంగా ఉండాలంటే. అన్ని పోషకాల ఉండే ఆహారం ఏంటంటే ఠక్కున గుడ్డు పేరు గుర్తుకు వస్తుంది. ప్రోటీన్లు మాత్రమే కాదు ఇతర విటమిన్లు కూడా సమృద్ధిగా లభిస్తాయి. కాల్షియం తో పాటు ఇతర మినరల్స్ కూడా ఉంటాయి ఈ కోడిగుడ్లులో.. అందుకే ఎగ్ మస్ట్ ఫర్ ఎవ్రీవన్ అంటారు వైద్యులు. అయితే కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ కోడిగుడ్లను స్కిప్ చేయాల్సిందే. లేదంటే వ్యాధులు మరింత బలపడే అవకాశం ఉంటుందట. అధిక ఎల్డీఎల్ కొలెస్ట్రాల్, ఊబకాయం, అరుగుదల సమస్య, గుండె వ్యాధులు, డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు ఎగ్ ను తినకపోవడమే బెటర్. దీని వాడకం పూర్తిగా తగ్గించాలి. అయితే ప్రోటీన్ ఎక్కువగా ఉన్న గుడ్లు అరుగుదలకు చాలా సమయం పడుతుందట. అంతేకాదు పచ్చసొనతో కొలెస్ట్రాల్ సమస్యలు కూడా పెరుగుతాయి. గుండె కండరాల్లో రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది అంటున్నారు వైద్యులు. అందుకే కొన్ని వ్యాధులు ఉన్నవారు ఈ గుడ్లను తినకుండా ఉండండి. పోట్రీన్లు, విటమిన్లు, మినరల్స్ లభించే ఆహారపదార్థాలు చాలా ఉంటాయి. వాటి గురించి పూర్తిగా తెలుసుకొని తినడం వల్ల మీకు కావాల్సిన ప్రోటీన్లు లభ్యమవుతాయి. మరి ఒకసారి గుడ్డును స్కిప్ చేసే ముందే మీ వైద్యుడి సలహా కూడా తీసుకోవడం ఉత్తమం.


## తామర పువ్వుతో పూజలే కాదు



ఆయుర్వేద శాస్త్రంలోని అన్ని మూలికలు క్లుప్తంగా వివరించబడ్డాయి. పూర్వ కాలంలో ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడినప్పుడు ఆయుర్వేదంతోనే వైద్యం చేసే వారు. ఆయుర్వేద శాస్త్రం దీర్ఘకాలిక వ్యాధులకు వివిధ రకాల చికిత్సలు, మూలికలను సూచిస్తుంది. మనలో చాలా మంది ఇప్పటికీ ఆయుర్వేదాన్ని నమ్ముతారు. వాస్తవానికి, ఈ శాస్త్రం మీకు అనారోగ్యం వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తుంది. అయితే, ఆయుర్వేదంలో తెలిపిన పద్ధతిలో బరువు తగ్గడం, మధుమేహాన్ని ఎలా తట్టించుకోవాలో ఇక్కడ చూద్దాం..మధుమేహం ఇతర వ్యాధుల నుండి రక్షించడానికి, ఆయుర్వేద నిపుణులు సూచించిన ప్రత్యేక ఆహారాన్ని తీసుకోవడం అవసరం, ముఖ్యంగా ఆహార నిపుణులు సూచించిన కొన్ని పదార్థాలను తీసుకోవడం ద్వారా మీరు సులభంగా బరువు తగ్గవచ్చు. అదనంగా, ఇది దీర్ఘకాలిక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించగలదు. తేలికగా బరువు తగ్గాలనుకునే వారు తామరపువ్వులను ఆహారంలో తీసుకుంటే మంచి ఫలితాలుంటాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. తామర పువ్వు వేర్లలో అనేక ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. దీనిలో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది, ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. పొటాషియం కూడా అధిక మోతాదులో ఉంటుంది. విటమిన్ సి, ఐరన్, ప్రొటీన్లు కూడా అధిక మోతాదులో లభిస్తాయి. కాబట్టి, మీరు బరువు తగ్గాలనుకుంటే, మీరు మీ ఆహారంలో తామర వేర్లను ఉన్న ఆహారాన్ని చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందుతారు.

## ఈ రోగానికి మందే లేదు.. సెల్ఫ్ మోటివేషన్ చేసుకోవాల్సిందే

నా పుట్టకనే ఒక వ్యర్థం, నా బతుకు వేస్ట్, నేను ఏం సాధించలేను, నా వల్ల కాదు అనే ఆలోచనలు మీలో ఉన్నాయా? అయితే ఈ ఆత్మన్యూనతతో బాధ పడేవారు ఎప్పుడు కూడా నిజంగా ఏది సాధించలేరు. మీరు ఆనందంగా, సంతోషంగా ఉండాలంటే వీటిని వదిలిపెట్టాలి. అవి వదిలిపెట్టేవరకు మీ జీవితం నరకంగానే ఉంటుంది. ఈ ఆత్మన్యూనత 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్నవారిలో ఎక్కువగా ఉంటుందట. ఇదొక రకంగా చెప్పాలంటే మానసిక వ్యాధి. దీనికి ఔషధం కూడా ఉండదు. మీరు మారడం తప్ప. నేను తక్కువ కాదు, నేను కూడా ఏదైనా సాధిస్తాను, నాలో ఎలాంటి లోపం లేదు, అందరితో సమానంగా పనిచేయగలను, సాధించగలను అని నమ్మినప్పుడు మాత్రమే మీలో ఉన్న ఆత్మన్యూనతకు చికిత్స లభిస్తుంది. అయితే వీరిని భరించడం చాలా కష్టం. ఎంత సర్దిచెప్పినా మళ్లీ అదే రాగం ఎత్తుకుంటారు. పరిస్థితులకు రాజీపడి బతుకుతుంటారు. ఒకసారి పుట్టామంటే ఏదో ఒకటి సాధించాలి. లేదంటే సాధించేలా కృషి చేయాలి. అప్పుడే మన జీవితానికి అర్థం. ఇక ఈ ఆత్మన్యూనత అతిథి లాగా వచ్చి పోదు. వస్తుంది నిత్యం అలాగే ఉంటుంది. ఎవరైన మోటివేట్ చేస్తే కాస్త దూరం వెళ్లినట్టే వెళ్లి తిరిగి మళ్లీ వస్తుంది. అందుకే ఈ ఆత్మన్యూనతకు మీరే డాక్టర్ అవ్వండి. అప్పుడే మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరు. ఆత్మన్యూనత పోవాలంటే మిమ్మల్ని మీరు ప్రేమించాలి. మిమ్మల్ని మీరు



గౌరవించుకోవాలి. మీరు తీసుకున్న నిర్ణయాల పట్ల మీకే ఒక అవగాహన, అంకిత భావం ఉండాలి. అప్పుడే మిమ్మల్ని ఎదుటివారు ప్రేమిస్తారు. గౌరవిస్తారు. అయినా మిమ్మల్ని మీరే నమ్మకపోతే ఇతరులు ఎలా నమ్ముతారు? ఒకసారి ఇది ఆలోచించండి. మీకు కూడా అందరిలాగా ముందుకు వెళ్లాలి అనిపిస్తే మీలో ఉన్న భయాన్ని, పిచ్చి పిచ్చి ఆలోచనలను పక్కకు పెట్టండి. ధైర్యాన్ని నింపుకోండి.

# స్థానిక వార్తలు

## హ్యుందాయ్ కొత్త కారు



ప్రముఖ కార్ల కంపెనీ హ్యుందాయ లేటేస్టుగా కొత్త కారును వినియోగదారులకు పరిచయం చేసింది. ఇప్పటికే ఈ కంపెనీ నుంచి హ్యాచ్ బ్యాక్ నుంచి ఎస్ యూవీ వరకు వివిధ కార్లు ఆకట్టుకున్నాయి. తాజాగా గ్రాండ్ ఐ10 నుంచి ఈ గురువారం పరిచయం చేసింది. లేటేస్ట్ ఫీచర్లతో పాటు ఆకట్టుకునే ధరతో అందుబాటులోకి రావడంతో ఆసక్తిగా మారింది. ఇంజిన్ తో పాటు సేఫ్టీ ఫీచర్స్ కూడా ఆకట్టుకుంటున్నాయి. ఈ కారు గురించి పూర్తి వివరాల్లోకి వెళితే.. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ ఇంజిన్ విషయానికొస్తే 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటేడ్ పెట్రోల్ ఇంజిన్ ను కలిగి ఉంది. ఇందులో 82 బీహెచ్ పీ పవర్ తో పాటు 112 ఎన్ ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ తో పాటు 4 స్పీడ్ ఆటోమేటిక్ గేర్ బాక్స్ ను కలిగి ఉంది. గ్రాండ్ ఐ10 లో ఆకర్షణీయమైన ఎల్ ఈడీ డే టైమ్ రన్నింగ్ లైట్స్ ను అమర్చారు. 15 అంగుళాల డ్యూయెల్ టోన్ స్టీల్ వీల్స్ ను కలిగి ఉన్నాయి. ఫుట్ వెల్ టైలింగ్, ఫ్రంట్ రూమ్ ల్యాంప్ వంటి ఫీచర్లు ఆకర్షిస్తున్నాయి. సేఫ్టీ విషయంలోనూ ఈ కారు బెస్ట్ గా నిలుస్తుందని చెప్పొచ్చు. ఇందులో 6 ఎయిర్ బ్యాగ్స్, సీట్ బెల్ట్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, సెంట్రల్ లాకింగ్, ఇంపాక్ట్ సెన్సింగ్ డోర్ అన్ లాక్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఇందులో బ్లూ టూత్ కనెక్టివిటితో 4 స్పీకర్లతో 17.14 సెంటమీ మీటర్ల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, ఆటో అప్ డౌన్ డ్రైవర్ విండో, అధునాతన ఏసీ, ప్యాసింజర్ వానిటీ మిర్రర్, అరుదైన పవర్ అవుట్ ఫుట్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

## టిసిఎస్‌లో భారీగా తగ్గిన ఉద్యోగులు




**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 1,759 ఉద్యోగులు తగ్గారు. గడిచిన 202324 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఉద్యోగుల్లో 13,249 మంది మేర తగ్గారు. ఆ మొత్తం మంది మానేశారా..? లేకా తొలగించారా అనేది స్పష్టత లేదు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల సంఖ్య నికరంగా 22,600 పెరగడం విశేషం. తాజా గణాంకాల ప్రకారం మార్చి 31 నాటికి టిసిఎస్‌లో 6,01,546 మంది ఉద్యోగులున్నారు. మొత్తం సిబ్బందిలో 35.6 శాతం మహిళలు కాగా.. 152 దేశాలకు చెందినవారు ఉన్నారని టిసిఎస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సిఒఒ) ఎన్ గణపతి సుబ్రమణియన్ తెలిపారు. ఉద్యోగుల వలసల రేటు 12.5 శాతానికి తగ్గిందని టిసిఎస్ చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన పనితీరు కనబరిచిన వారికి రెండంకెల ఇంక్రిమెంట్ ఉంటుందని ఆయన వెల్లడించారు. గతేడాది కొత్త నియామకాలు 6,333కు తగ్గాయి. నాలుగో త్రైమాసికంలో కేవలం 821 మంది కొత్త ఉద్యోగులను మాత్రమే తీసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో టిసిఎస్ నికర లాభాలు 9 శాతం పెరిగి రూ.12,434 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది క్యూ4లో రూ.11,058 కోట్ల లాభాలు నమోదయ్యాయి. ఇదే సమయంలో రూ.59,162 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.61,237 కోట్లకు చేరింది. తుది డివిడెండ్ కింద ప్రతీ షేర్‌పై రూ.28 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

# ఇంకో పదేళ్లలో రియల్ ఎస్టేట్ సెక్టార్ రూ.124 లక్షల కోట్లకు

**న్యూఢిల్లీ:** దేశ రియల్ ఎస్టేట్ మార్కెట్ 2034 నాటికి 1.5 లక్షల కోట్ల డాలర్ల (రూ.124 లక్షల కోట్ల) కు చేరుకుంటుందని కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ), నైట్ ఫ్రాంక్ ఇండియా పేర్కొన్నాయి.'ఇండియన్ రియల్ ఎస్టేట్: ఏ డకేడ్ ఫ్రమ్ నౌ' పేరుతో ఓ రిపోర్ట్‌ను విడుదల చేశాయి. ఇండియన్ ఎకానమీ మరింత పెరుగుతుందని, ఇందులో రియల్ ఎస్టేట్ సెక్టార్ పాత్ర కీలకంగా ఉంటుందని ఈ రిపోర్ట్ పేర్కొంది. వచ్చే పదేళ్లలో దేశ జీడీపీలో రియల్ ఎస్టేట్ సెక్టార్ వాటా 10.5 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. పట్టణాల్లో జనాభా పెరుగుతుండడంతో ఇండ్లకు డిమాండ్ దూసుకుపోతుందని పేర్కొంది. ఈ రిపోర్ట్ ప్రకారం, ఇండ్ల డిమాండ్ 2034 నాటికి 906 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. రానున్న పదేళ్లలో పట్టణాల్లోని జనాభా కోసం 7.8 కోట్ల కొత్త ఇండ్లు అవసరమవుతాయి. అఫోర్డబుల్ ఇండ్ల నుంచి లగ్జరీ ఇండ్ల వరకు అన్ని సెగ్మెంట్లలో డిమాండ్ పెరుగుతుందని సీఐఐ–నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన రిపోర్ట్ పేర్కొంది. రియల్ ఎస్టేట్ సెక్టార్ పాజిటివ్‌గా ఉందని సీఐఐ నేషనల్ కమిటీ ఆన్ రియల్ ఎస్టేట్ చైర్మన్ నీల్ రహేజా అన్నారు. ఇన్వెస్టర్లకు ఈ



సెక్టార్ బోలెడు అవకాశాలను అందిస్తోందని చెప్పారు. రానున్న పదేళ్లలో ఎకానమీ మరింత పెరుగుతుందని, రియల్ ఎస్టేట్ సెక్టార్‌లో రెవెన్యూ , వినియోగం పెరుగుతాయని అంచనా వేశారు.

# అత్యధిక మైలేజ్ ఇచ్చే కార్లు ఇవే..

కొత్త కారు కొనుగోలు చేసేటప్పుడు కొందరు మైలేజ్ విషయంలో ఇంట్రస్ట్ పెడుతారు. ధర గురించి ఆలోచించకుండా మైలేజ్ ఎక్కువ ఇచ్చే కార్లు ఏవో తెలుసుకుంటారు. ఇప్పటి వరకు మారుతి కంపెనీకి చెందిన ఆల్టో కే 10 పెట్రోల్ వేరియంట్ లో 22 కిలోమీటర్లు అత్యధికంగా మైలేజ్ ఇచ్చింది. దీనినిమించిన కారు లేదని చాలా మంది భావించారు. కానీ ఆల్టో కంటే ఎక్కువ మైలేజ్ ఇచ్చే కార్లు ఉన్నాయి. ఇందులో ఉండే ఇంజిన్ పవర్ తో దూసుకుపోతాయి. ఆ కార్ల వివరాలేవో తెలుసుకుందాం.. టయోటా కంపెనీ నుంచి ఆకట్టుకునే మోడళ్లు ఎన్నో వచ్చాయి. వీటిలో అర్బన్ క్రూజర్ వెరీ ఇంప్రెస్ అన్నట్లుగా ఉంది. ఇందులో డ్యూయెల్ టోన్ కలర్స్, ఫాగ్ లైట్లు ఆకర్షణీయంగా ఉంటాయి. ఈ కాంపాక్ట్ ఎస్ యూవీ ట్విన్ స్లాట్ గ్రిల్, ఫాక్స్ బార్, స్కిడ్ ప్లేట్ తో పాటు 16 అంగుళాల డైమంట్ కట్ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. దీనిని రూ.16.66 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. ఇది హైరైడర్ బలమైన హైబ్రిడ్ తో 27.97 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. మారుతికి సుజుకీ కార్లు ప్రత్యేకంగా ఉంటాయి. ఇప్పటి వరకు ఆల్టో మాత్రమే ఎక్కువ మైలేజ్ ఇచ్చే కారుగా గుర్తింపు



పొందొంది. కానీ ఇదే కంపెనీకి చెందిన గ్రాండ్ విటారా లీటర్ కు 27.97 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. దీనిని రూ.18.43 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. గ్రాండ్ విటారా 87 బీహెచ్ పీ పవర్ తో పాటు 122 ఎన్ ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. హోండా సిటీకి చెందిన వంజుం మైలేజ్ విషయంలో ముందంజలో ఉంది. హైబ్రిడ్ పవర్ ట్రెయిన్ తో నడిచే దీని ఇంజిన్ 27.13 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుంది. దీనిని రూ.20.55 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. మారుతికి చెందిన మరో కారు ఎక్కువ మైలేజ్ ఇచ్చే కారుగా నిలిచింది. అదే ఇన్విక్టో. టయోటా ఇన్నోవా హైక్రాస్ ఆధారగా ఉత్పత్తి అయిన ఇది 1987 సీసీ ఇరిజన్ తో నడుస్తుంది. ఇందులో 150 బీహెచ్ పీ పవర్ తో పాటు 188 ఎన్ ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. సుమారు 7 నుంచి 8 మంది కూర్చునే సౌకర్యం ఉన్న ఇది పూర్తిగా పెట్రోల్ వేరియంట్ కారుగా నిలచింది.

## స్పోర్ట్స్

# ఓపెనర్‌గా అతడు.. రింకూ, సంజూకు నో ఛాన్స్!

ఐపీఎల్–2024 తర్వాత పొట్టి ప్రపంచకప్ సమరం మొదలు కానుంది. మే 26 ఫైనల్‌తో క్యాష్ రిచ్ లీగ్ పదిహేడో ఎడిషన్‌కు తెరపడనుండగా.. జూన్ 1న టీ20 వరల్డ్‌కప్–2024కు తెరలేవనుంది. ఇక ఈ మెగా ఈవెంట్‌లో భారత జట్టు జూన్ 5న ఐర్లాండ్‌తో మ్యాచ్‌తో తమ ప్రయాణం మొదలుపెట్టనుంది. ఈ నేపథ్యంలో టీమిం డియా మాజీ బ్యాటర్ మహ్మద్ కైఫ్ ఈ ఐసీసీ టోర్నీలో భారత తుదిజట్టు కూర్పుపై తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

**రోహిత్‌తో పాటు ఓపెనర్ అతడే**

"రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఓపెనింగ్ చేస్తాడు. విరాట్ కోహ్లి నంబర్ 3, సూర్యకుమార్ యాదవ? నంబర్ 4, హార్దిక్ పాండ్యా ఐదో నంబర్‌లో.. రిషబ్ పంత్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయాలి. బ్యాటింగ్ డెప్త్ దృష్ట్యా నా జట్టులో ఆల్‌రౌండర్లకు కూడా అధిక ప్రాధాన్యం ఉంటుంది. కాబట్టి అక్షర్ పటేల్ ఏడు, రవీంద్ర జడేజా ఎనిమిదో స్థానంలో ఆడాలనుకుంటున్నా. ఆ తర్వాతి స్థానంలో నైపుణ్యాలున్న బౌలర్ కుల్దీప్ యాదవ్ బరిలోకి దిగాలి.



**పేసర్ల కోటాలో ఆ ఇద్దరు**

తర్వాత ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లు రావాల్సి ఉంటుంది. ఇలా అయితే తుదిజట్టు కూర్పు సరిగ్గా ఉంటుందని భావిస్తున్నా" అని మహ్మద్ కైఫ్ స్టార్ స్పోర్ట్స్ షోలో పేర్కొన్నాడు. అయితే, అనూహ్యంగా తన ప్లేయింగ్ ఎలెవన్‌లో నయా ఫినిషర్ రింకూ సింగ్, ఐపీఎల్–2024లో సత్తా చాటుతున్న వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌కు కైఫ్ చోటివ్వకపోవడం గమనార్హం.

**బ్యాట్ ఝులిపించలేకపోతున్న జైస్వాల్**

మహ్మద్ కైఫ్ ఎంచుకున్న తుదిజట్టులోని ఆటగాళ్లలో ఐపీఎల్–2024లో ఇప్పటి వరకు కోహ్లి 319 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉండగా.. జస్‌ప్రీత్ బుమ్రా 10 వికెట్లతో లీడింగ్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. అయితే, యశస్వి జైస్వాల్ మాత్రం ఇంత వరకు ప్రభావం చూపలేదు. ఈ రాజస్తాన్ రాయల్స్ బ్యాటర్ ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లలో కలిపి కేవలం 63 పరుగులు మాత్రమే చేశాడు. మరో ఓపెనింగ్ బ్యాటర్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ మాత్రం 255 పరుగులతో దుమ్ములేపుతున్నాడు. ఇక వికెట్ కీపర్ కోటాలో సంజూ శాంసన్ 246 పరుగులతో పంత్ కంటే చాలా ముందున్నాడు. రింకూ సైతం కేకేఆర్‌పై ఫినిషర్‌గా తన వంతు పాత్ర పోషిస్తున్నాడు. కాగా ప్రపంచకప్ జట్టులో టీమిండియాను రోహిత్ శర్మనే ముందుకు నడిపిస్తాడని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# హార్దిక్ పాండ్యాపై అనుమానం.. మాజీ పేసర్ సంచలన వ్యాఖ్యలు


ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా గురించి న్యూజిలాండ్ మాజీ క్రికెటర్, కామెంటేటర్ సైమన్ డౌల్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాండ్యా ఏదో ఇబ్బందితో బాధ పడుతున్నాడని.. అయినా ఆ విషయాన్ని మాత్రం బయటపెట్టడం లేదని అభిప్రాయపడ్డాడు. కావాలనే తన సమస్య గురించి అతడు దాచిపెడుతున్నట్లు కనిపిస్తోందని సైమన్ డౌల్ చెప్పుకొచ్చాడు. కాగా ఐపీఎల్–2024 సందర్భంగా ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా కొత్త ప్రయాణం మొదలుపెట్టిన హార్దిక్ పాండ్యాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి.

**హేళనలు.. విమర్శల వర్షం**

ఓవైపు రోహిత్ శర్మపై కెప్టెన్‌గా వేటుకు పాండ్యానే కారణమని ముంబై అభిమానులు అతడిని పెద్ద ఎత్తున ట్రోల్ చేయగా.. మరోవైపు హ్యాట్రిక్ పరాజయాల కారణంగా పాండ్యాపై విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాదు వరల్డ్‌క్లాస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను కాదని.. తొలి మ్యాచ్‌లో తానే బౌలింగ్ అటాక్ ఆరంభించడం కూడా పాండ్యాపై విమర్శలకు కారణమైంది. అయితే, తర్వాత ఈ పేస్ ఆల్‌రౌండర్ పంథా మార్చాడు. బౌలింగ్ చేయడం కంటే బ్యాటింగ్ చేయడంపైనే ఎక్కువ దృష్టి సారించాడు. ఈ క్రమంలో వరుసగా రెండు విజయాలు అందుకుని విమర్శకులకు సమాధానం ఇచ్చాడు.

**పాండ్యా తీరుపై అనుమానం**

ఇదిలా ఉంటే.. హార్దిక్ పాండ్యా ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయకపోవడాన్ని ప్రస్తావిస్తూ కివీస్ మాజీ పేసర్ సైమన్ డౌల్ అనుమానం వ్యక్తం చేశాడు. "తొలి మ్యాచ్‌లో తొలి ఓవర్‌ను వేసిన బౌలర్.. అకస్మాత్తుగా జట్టుకు తన సేవలు అవసరం లేదన్నట్లుగా వ్యవహరించడం ఆశ్చర్యంగా ఉంది. అతడు గాయపడ్డాడు. ఏదో సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. కానీ ఆ విషయాన్ని బయటపెట్టడం లేదు. కచ్చితంగా



ఏదో దాచిపెడుతున్నాడని నా మనసు బలంగా చెబుతోంది" అని సైమన్ డౌల్ క్రిక్‌బజ్ షోలో వ్యాఖ్యానించాడు.

**అప్పుడు చీలమండకు గాయం**

కాగా గుజరాత్ టైటాన్స్‌తో పదిహేడో ఎడిషన్ ఆరంభించిన ముంబై ఇండియన్స్ ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం పాండ్యా మాట్లాడుతూ.. సరైన సమయంలో మళ్లీ పూర్తి స్థాయిలో బంతితో బరిలోకి దిగుతానని చెప్పిన విషయం తెలిసిందే. ముంబై జట్టులో కావాల్సినంత మంది పేసర్లు ఉన్నారని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నాడు. అయితే, సైమన్ డౌల్ మాత్రం అతడి వ్యాఖ్యలతో ఏకీభవించడం లేదు. ఇదిలా ఉంటే.. వన్డే వరల్డ్‌కప్–2023 సందర్భంగా పాండ్యా చీలమండకు గాయం కాగా.. కోలుకున్న అనంతరం ఐపీఎల్–2024 ద్వారా రీఎంట్రీ ఇచ్చాడు.

## సరికొత్త ప్రపంచ రికార్డు ముంగిట చహల్.. ఎవరికీ సాధ్యం కాని రీతిలో!



ఐపీఎల్–2024లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. చంఢీగఢ్‌లోని ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్– రాజస్తాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఇరు జట్ల మధ్య శనివారం మ్యాచ్ జరుగనుంది. ఇక వరుసగా నాలుగు విజయాల తర్వాత గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమి రుచి చూసిన రాజస్తాన్.. తిరిగి విజయాల బాట పట్టాలని పట్టుదలగా ఉండగా.. వరుస పరాజయాలతో చతికిలపడ్డ పంజాబ్ సొంత మైదానంలో సత్తా చాటాలని ఉవ్విళూర్లుతోంది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య పోరు మరింత రసవత్తరంగా మారనుంది. ఇక పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ నేపథ్యంలో రాజస్తాన్ రాయల్స్ స్టార్ స్పిన్నర్ యజువేంద్ర చహల్ ప్రపంచ రికార్డు ముంగిట నిలిచాడు. ఈ మ్యాచ్‌లో గనుక అతడు మూడు వికెట్లు తీస్తే ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. చహల్ ఇప్పటి వరకు 157 ఐపీఎల్ మ్యాచ్‌లలో కలిపి 197 వికెట్లు పడగొట్టాడు. కాగా ముంబై ఇండియన్స్ ద్వారా 2011లో ఐపీఎల్‌లో అడుగుపెట్టిన ఈ మణికట్టు స్పిన్నర్.. 2014 నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు సుదీర్ఘకాలం పాటు ఆడాడు. అయితే, 2022 మెగా వేలానికి ముందు ఆర్సీబీ చహల్‌ను విడుదల చేయగా.. రాజస్తాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. ఇక ప్రస్తుతం ఐపీఎల్–2024లో రాజస్తాన్ తరఫున ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన చహల్ 10 వికెట్లు పడగొట్టాడు. ఇదిలా ఉంటే.. పంజాబ్ కింగ్స్‌పై యజువేంద్ర చహల్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటి వరకు ఆ జట్టుతో 19 మ్యాచ్‌లు ఆడిన చహల్ 29 వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే.. క్యాష్ రిచ్ లీగ్ పదిహేడో ఎడిషన్‌లో సత్తా చాటి టీ20 ప్రపంచకప్–2024 ఆడే భారత జట్టులో చోటు దక్కించుకోవాలని చహల్ పట్టుదలగా ఉన్నాడు. ఇక రాజస్తాన్ రాయల్స్ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. పంజాబ్ కింగ్స్ ఐదింట కేవలం రెండు మాత్రమే గెలిచి ఎనిమిదో స్థానంలో ఉంది.

# నితిన్ సినిమాలో పవర్ స్టార్?




మెగా బ్యాగ్రౌండ్ తో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్నాడు పవన్ కళ్యాణ్. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలు నటిస్తూ బిజీగా గడుపుతున్నాడు.పదేళ్లపాటు వరుసగా ఒక్క హిట్ లేకపోయినా.. ఇప్పటికీ అదే క్రేజ్‌తో దూసుకుపోతున్నాడు పవన్ కళ్యాణ్. ఈయన లాంటి స్టార్ హీరో.. ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పటివరకు టాలీవుడ్ లో మరే హీరోకి లేదనడంలో అతిశయోక్తి లేదు. ఇదిలా ఉంటే తాజాగా పవన్ కళ్యాణ్‌ను చాలామంది తమ సినిమాల ప్రమోషన్స్ కోసం వాడుకొని స్టార్ హీరోలుగా ఎదిగిన తర్వాత పవన్ కళ్యాణ్ పేరు ఎత్తడమే మానేశారు.అయితే నితిన్ మాత్రం పవన్ కళ్యాణ్‌కు ఎప్పటికీ ఫ్యాన్ అంటూ చెబుతూ ఉంటాడు. అందుకే నితిన్ సినిమాలను కూడా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఎంతో అభిమానిస్తూ ఉంటారు. ఇక పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానం కారణంగానే నితిన్ ఈ రేంజ్ లో ఉన్నాడు అనడంలో అతిశయోక్తి లేదు. లేదంటే ఆయన సినిమాలను ఎవరు కనీసం చూడని కూడా చూడరు అంటూ ఒప్పటికే న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా కామెంట్ల రూపంలో వ్యక్తం చేస్తారు. ఇదిలా ఉంటే పవన్ రూట్‌లోనే తమ్ముడు టైటిల్‌తో ఓ సినిమా నటిస్తూన్నాడు. ఈ మూవీతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు నితిన్. పవన్ కళ్యాణ్ టైటిల్ కాపీ చేయడమే కాదు.. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కూడా చిన్న గెస్ట్ రోల్ లో కనిపించనున్నాడు అంటూ వార్తలు వైరల్ అవుతున్నాయి. అది ఏ క్యారెక్టర్ అనేది ఇంకా రివీల్ చేయలేదు కానీ.. పవన్ కళ్యాణ్ మాత్రం కీలక పాత్రలో నటిస్తున్నాడు అని టాక్.

# అంతా డబ్బు, ఫేమ్ కోసమే



సినీ సెలబ్రిటీలకు సోషల్ మీడియాలో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే ఇక హీరో హీరోయిన్లకు సంబంధించి ఏదో ఒక విషయం ఇంటర్నెట్లో ఎప్పుడు వైరల్ గా మారిపోతు ఉంటుంది. ఇక ఎవరైనా సెలబ్రిటీ ఏదైనా విషయం పై కామెంట్ చేశారు అంటే చాలు.. అది ఇంటర్నెట్లో వైరల్ గా మారిపోతూ అందరీ దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవలే బాలీవుడ్లో స్టార్ హీరోయిన్గా కొనసాగుతున్న నోరా ఫతేహి చేసిన కామెంట్స్ సంచలనంగా మారిపోయాయి. బాలీవుడ్ లో ఇటీవల కాలంలో జరుగుతున్న లవ్ మ్యారేజ్‌లు, అరేంజ్డ్ మ్యారేజ్‌ల గురించి సంచలన వ్యాఖ్యలు చేసింది ఈ హీరోయిన్. ఎన్నో ఏళ్ల పాటు ప్రేమలో మునిగితేలిన సెలబ్రిటీ జంటలు చివరికి పెళ్లితో ఒకటవుతున్నాయ్. ఈ పెళ్లిలను ఉద్దేశిస్తూ నోరా ఫతేహి కామెంట్స్ చేసింది. కేవలం డబ్బు ఫేమ్ కోసమే ఇలా పెళ్లిళ్లు చేసుకుంటున్నారు అంటూ షాకింగ్ విషయాలను బయటపెట్టింది. దీంతో ప్రస్తుతం బాలీవుడ్హీరోయిన్నోరా ఫతేహి చేసిన కామెంట్స్ కాస్త అందరిని అవాక్కయ్యేలా చేస్తూ ఉన్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బాలీవుడ్హీరోయిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేసింది. బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో చాలామంది డబ్బు ఫేమ్ కోసమే పెళ్లిళ్లు చేసుకుంటున్నారు అంటూ కామెంట్ చేసింది. ఏకంగా ప్రేమించినట్లు నటించి డబ్బు పేరు కోసం వారు ఎంతగానో తాపత్రయపడుతున్నారు. చివరికి దీని కోసమే ఏళ్ల తరబడి వారితోనే జీవిస్తూ ఇక జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వారి కెరియర్ ఎక్కడికి వెళ్తుందో తెలియదు. చివరికి వ్యక్తిగత జీవితాన్ని నాశనం చేసుకొని డిప్రెషన్ లోనే బ్రతికేస్తున్నారు. వారు ఎందుకు ఇలా చేస్తున్నారో నాకైతే అర్థం కావట్లేదు అంటూ హీరోయిన్నోరా ఫతేహి చేసిన కామెంట్స్ వైరల్‌గా మారిపోయాయి.

# సస్పెన్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో 'టెనెంట్' ట్రైలర్



కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్యం రాజేశ్..ఇప్పుడు హీరోగా దూసుకెళ్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన మా ఊరి పొలిమేర సీక్వెల్స్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. తాజాగా ఆయన హీరోగా నటించిన 'టెనెంట్' మూవీ కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్ విడుదల చేశారు. వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహా నిర్మాత. తాజాగా విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వస్తుంది. ప్రస్తుత కాలంలో మహిళలు ఎంత అప్రమంతంగా ఉండాలో తెలియజేసేలా చాలా విలువైన కంటెంట్ తో పాటు ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సమ్మర్ స్పెషల్ గా ఏప్రిల్ 19న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందిస్తున్నారు.

# కోట్లు విలువ చేసే ఇంట్లోకి బుట్టబొమ్మ



పూజా హెగ్డే.. ఒకప్పుడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా వరస సినిమాలు చేసింది. కానీ వరస ఫ్లాపుల దెబ్బకు పూర్తిగా ఈమెకు ఇక్కడ పూర్తిగా ఛాన్సులు తగ్గిపోయాయి. ప్రస్తుతం హిందీలో ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఫామ్ లో లేనప్పటికీ కోట్లు ఖరీదు చేసే బంగ్లాలోకి మారనున్నట్లు తెలుస్తోంది. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన పూజాహెగ్డే.. తమిళ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చింది. 'ముకుంద' అనే మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'డీజే', 'అరవింద సమేత', 'అల వైకుంఠపురములో' తదితర చిత్రాలతో బ్లాక్ బస్టర్స్ కొట్టింది. స్టార్ హీరోయిన్ హొదా దక్కించుకుంది. తర్వాత వరస ఫ్లాప్స్ దెబ్బకు టాలీవుడ్ నుంచి సైడ్ అయిపోయింది. ప్రస్తుతం హిందీలో దేవా, శంకీ అనే చిత్రాలు చేస్తున్న పూజా.. ముంబయిలోని బాంద్రాలో దాదాపు రూ.45 కోట్లు విలువ చేసే మేన్షన్ లోకి మారనుందట. ఇది సమద్రం ఫేసింగ్ తో ఉండటంతో పాటు దాదాపు 4000 %చా.ట్% విస్తీరణం ఉంది. ఇంకా చాలా సదుపాయాలే ఉన్నాయట. అయితే పూజా హెగ్డే.. దీన్ని కొనేసిందా? అద్దె ప్రాతిపదికన తీసుకుందా అనేది తెలియాల్సి ఉంది.

# స్టార్ హీరోలు కష్టపడతారు



టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం ఇండస్ట్రీని షేక్ చేస్తున్న యంగ్ హీరోయిన్స్ లలో ఒకరు శ్రీలీల. తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు.పెళ్లి సందడి సినిమా ద్వారా హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయమైనటువంటి ఈమె మొదటి సినిమాతోనే చాలామంది అభిమానులను సొంతం చేసుకున్నారు.ఇక ఈమె నటించిన ధమాకా సినిమా సూపర్ హిట్ కావడంతో తెలుగులో ఈమెకు భారీ స్థాయిలో అవకాశాలు వచ్చాయి. అయితే శ్రీలీల నటించిన అన్ని సినిమాలు పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయారు. ఇలా హిట్ ఫ్లాపుల తో సతమతమవుతున్నటువంటి ఈమె ప్రస్తుత మాత్రం సినిమా లకు కాస్త దూరంగా ఉన్నారు.ఈమె పవన్ కళ్యాణ్ హీరో గా నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా లో నటిస్తున్నారు. ఈ సినిమా తప్ప తన చేతిలో ఎలాంటి సినిమాలు లేవు అయితే ప్రస్తుతం పవన్ కళ్యాణ్ రాజకీయాల లో బిజీ గా ఉండటం వల్ల ఈ సినిమా షూటింగ్ కూడా వాయిదా పడటంతో ఈమె ప్రస్తుతం ఖాళీ గానే ఉన్నారు. ఇక షూటింగ్స్ ఏమీ లేకపోవడం తో పలు షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమా లలో కూడా పాల్గొని సందడి చేస్తున్నారు. ఇకపోతే ఇటీవల ఒక ఇంటర్వ్యూ సందర్భం గా ఈమె తెరి వెనుక స్టార్ హీరోలు పడే కష్టాల గురించి మాట్లాడితే చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. చాలామంది హీరోలు శ్రీలీల తో డాన్స్ చేయాలంటే చాలా కష్టమని తెలియ జేశారు. ఇక ఈ విషయం గురించి ఈమె మాట్లాడుతూ డ్యాన్స్ కంటే టాలీవుడ్ హీరోలు చేస్తున్న యాక్షన్ సీన్స్ చాలా కష్టమని చెప్పారు. మన కథనాయకులు సినిమాల కోసం, యాక్షన్ సీక్వెన్స్ కోసం పెద్ద ఎత్తున కష్టపడుతుంటారనీ తెర వెనుక హీరోల కష్టం గురించి ఈమె మొదటిసారి మాట్లాడుతూ చేసినటువంటి ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com